పిల్లలకు
ఈకాలంలోకూడా వచ్చే వ్యా
ధులను నివారించుటకు మరియు
ధనిరానిక కావాడే బలము గలి
గించుటకు
జె. డబ్ల్యు. డిపోవార్
డ్రైప్ టానిక్
అన్నిచోట్లా
దొరకును

ఆంధ్రపత్రిక

ఆయుర్వేద యింజక్షన్లు
ఆధునిక భారత ఆయుర్వేదిక్
కాంగ్రెసువారిచే బంగారు
పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
అపోలో ఫార్మస్యూటికల్
వర్క్స్, లిమిటెడ్.,
ప్రకాశంగంజి, బరోడా.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 164 WEDNESDAY 15th SEPTEMBER 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

సికింద్రాబాద్ పైకి ఐదు పాయలగా భారత సేనల పురోగమనం

క్రమపద్ధతిన వివిధ రంగాలలో తొలి లక్ష్యాల సాధన: మన విమాన బలాలతో డ్వాటు

ఆక్రమిత గ్రామాలలో, పట్టణాలలో ప్రజల హృదయపూర్వక స్వాగతం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: నైజాం సంస్థానంలో ప్రవేశించిన భారత సేనలు వివిధ దిశల నుండి సికింద్రాబాదువైకి క్రమపద్ధతిన అప్రతిహతముగ పురోగమనము సాగించుచున్నవని నేటిదినము ఇక్కడకు చేరిన వార్తలు తెలియజేయుచున్నవి.

ఔరంగాబాదు ప్రాంతమున జాల్నా పట్టణముపైకి పురోగమించుచున్న భారత పటాలము, రజాకార్లు, నైజాం సైనికులు సాగించిన తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొని వారిని లొంగదీసినది. సంస్థాన సైనికులకు, రజాకార్లకు విపరీతనష్టము వాటిల్లినది. ఈ ప్రతిఘటనను అధిగమించిన భారత సైనికదళము ముందుకు సాగిపోవుచున్నది.

ఉస్మానాబాద్ ఆక్రమణ

షోలాపూర్, సెప్టెంబర్ 13: భారత సైనికదళాలు ఈవేళ నిజాం సంస్థాన సరిహద్దులను దాటి 40 మైళ్లకు పైగా సంస్థానంలోకి చొచ్చుకొని పోయినవి. షోలాపూర్ జిల్లాకు ఆనుకుని ఉన్న ఉస్మానాబాద్ జిల్లా (నిజాం) అంతటినీ మనసైన్యాలు ఆక్రమించుకున్నాయి. షోలాపూర్ జిల్లాకలెక్టరు ఎన్. ఎస్. పటగే. ఈ ఆక్రమితజిల్లాకు అధికారం స్వీకరించి ఉస్మానాబాదుకు వచ్చి ఉన్నాడు.

భారత సైన్యాలచేత బందీ చేయబడిన 40 మంది రజాకార్లు ఇక్కడికి తీసుకొని రాబడినారు.

సెప్టెంబర్ 13 ప్రాధాన్యం

పూనా, సెప్టెంబర్ 13: చుట్టూ 2500 మైళ్ళ నిడివిగల హైదరాబాద్ సంస్థాన సరిహద్దులను అనేకచోట్ల దాటి యీ తెల్లవారుజాము సంస్థానములో ప్రవేశించి అన్నివైపులనుండీ సికింద్రాబాద్ నగరము పైకి కమ్ముకొని వచ్చుచున్న భారత సైన్యములు, షుమారు 12 గం॥ వ్యవధిలోపుగనే అనేక పట్టణములను, కీలకప్రదేశములను వశపర్చుకొని ఘన విజయమును సాధించగలినవని, ఎ. పి. ఐ. ప్రత్యేక విలేఖరి, తెలుపుచున్నాడు.

సెప్టెంబర్ 13 వ తేదీ తెల్లవారుజాము 4 గంటలకు భారత సేనలు సంస్థానములో ప్రవేశించినవి. సెప్టెంబర్ 13 వ తేదీ మహారాష్ట్రచరిత్రలో చాలా సుప్రసిద్ధమైన రోజు. పీష్వా బాలాజీ బాజీరావు స్వాతంత్ర్యమును ప్రకటించుకొనిన తరువాత, నానాటికి హెచ్చుగుచున్న నైజాం అధికారమును అదుపులో పెట్టుటకు, 1727 సెప్టెంబర్ 13 వతేదీన నైజాంపై దండయాత్ర జరిపి విజయము చేపట్టెను.

ఈ రోజు భారతసేనలు ఒకేక్షణంలో, వాయవ్యమున ఔరంగాబాద్ జిల్లానుంచి పడమరన షోలాపూర్ నుంచి, ఈశాన్యమున అడిలాబాద్ జిల్లానుంచి, అగ్నేయముగా విజయవాడనుంచి, దక్షిణమున కర్నూల్ నుంచి అనగా మొత్తం ఐదు దిక్కుల

(రెండవ పేజీ చూడుడు)

నలదుర్గ ఆక్రమణలో వందమంది నైజాం సైనికులు హతం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: షోలాపూర్, సికింద్రాబాద్ మార్గములోఉన్న దుర్గను మన సేనలు ఆక్రమించినప్పుడు, వంద మందికి పైగా నైజాం సైనికులు హతులగుట, 150 మంది ఖైదీలుగా చిక్కుట సంభవించినది.

వీటికి తోడు 50మంది రజాకార్లు ఖైదీలుగా పట్టుబడిరి. ఈ ప్రాంతంలోని ఒక దళము ఉత్తరం వైపుకు వలయాకారంగా విస్తరించినది.

తుంగభద్ర వంతెన్లు

పునరాక్రమణకు నైజాం సేనల విఫలదాడి

సంస్థానమునకు ఉత్తరమున ఇండియా సైన్యములు బల్హార్షా పట్టణ భాగమును వశం చేసుకొన్నవి. అక్కడ నుండి అనంతరవార్త లేమీ రాలేదు. సంస్థానమునకు దక్షిణమున, నిన్న ఉదయం మన సేనల వశమైన మూడు (సుంగర్ద్ర) వంతెనలను, తిరిగి స్వాధీన పరచు కొనవలెనని గత రాత్రి నిజాం సైన్యములు, రజాకార్ దళములు కలసి దాడి జరిపినవి. అక్కడి రెండు పక్షముల వారికి చిన్న పోరాటం జరిగెను. మన సేనలు నిజాం సేనలను, రజాకార్లను వెనుకకు తరుమ గొట్టినవి. ఆ వంతెనలు మన సేనల స్వాధీనంలో సురక్షితంగా నున్నవి. కొన్ని రంగాలలో మన విమాన బలం మన సేనలకు సహాయం చేసినవి.

సంస్థానమునకు అగ్నేయ ప్రాంతంలో మనసేనలు సూర్యాపేట పరిసరాలకు చేరుకొన్నవని ఢిల్లీనుంచి వచ్చి కడపటివార్త తెలియజేయుచున్నది.

మైసూరు అశ్వికదళ ప్రయాణం

కర్నూలు వద్ద నిజాం కాందిశీకుల హర్షధ్వానాలు

కర్నూలు, సెప్టెంబరు 13:—మైసూరు అశ్వికదళమొకటి నేడు ఒక ప్రత్యేక రైలులో కర్నూలునుండి నిజాం సంస్థానంలోకి వెళ్లెను. రైలు కదలుచుండగా స్వదేశమునకువచ్చిన ప్రజలు, నిజాం కాందిశీకులు హర్షధ్వానాలతో వీడ్కోలొసంగిరి. ఈ రైలు నిజాం సంస్థాన రైల్వేవారినుండి పట్టుకొనబడినదని తెలియుచున్నది. సంస్థానంలోకి చొచ్చుకొని వెళ్ళుచున్న ఇండియా సైన్యములకు సంస్థానప్రజలు హర్షధ్వానాలతో స్వాగతమిచ్చుచున్నారు. ఆ. ప్రె.

షోలాపూరు, సెప్టెంబరు 13: ఉదయం నుండి సాయంత్రం వరకూ షోలాపూరులో నేటి నుండీ కర్ఫ్యూ ప్రకటింపబడెను. ర్గురి కంటే ఎక్కువ మంది ఒకచోట కూడినచో వారు అరెస్టు చేయబడుదురు. ఇంతవరకూ 60 మంది అనుమానంపై అరెస్టు చేయబడిరి.

బాహ్యసంబంధాల బంద్

బొంబాయి, సెప్టెంబరు 13: బెజవాడ హైదరాబాద్ ట్రంక్ టెలిఫోన్ లైనును హైదరాబాద్ అధికారులు మూసివేయుటతో హైదరాబాద్ యీసాయంత్రం 5 గంటలకు, మిగతా ఇండియాతో సంబంధం లేకుండా పూర్తిగా వేరైపోయినట్టి. బొంబాయి హైదరాబాద్ ట్రంక్ లైను మధ్యాహ్నం 11 గంటలనుంచే బంధైపోయినది. అయితే సాయంత్రం 5.30 గంటలవరకు మద్రాసు బెజవాడలమీదుగా హైదరాబాద్ నగరముతో బొంబాయికి ట్రంక్ టెలిఫోన్ సౌకర్యము ఉండెను. అదిగూడా సాయంత్రంతో నిలిపివేయబడినది.

హైదరాబాదుకు మిగతా భారతదేశమునకు మధ్యాహ్నం 1 గంటనుంచే టెలిగ్రాఫ్‌వార్తలు రాకపోకలు బంధైపోయినవి.

టెలిగ్రాఫ్ సిబ్బంది నిర్బంధం

సికింద్రాబాద్‌లో భారతప్రభుత్వ ఆధిపత్యక్రింద పనిచేయుచున్న టెలిగ్రాఫ్ ఆఫీసు బందు చేయబడెను. పోస్టాఫీసు మామూలుగానే పనిచేయుచున్నట్లు తెలియుచున్నది. టెలిగ్రాఫ్ ఆఫీసును హైదరాబాద్ పోలీసులు కాపలా కాయుచున్నారు. హైదరాబాద్‌లోని భారతప్రభుత్వ టెలిగ్రాఫ్ కార్యాలయంలోఆఫీసర్లను సుమాస్తాలను, హైదరాబాద్ ప్రభుత్వం నిర్బంధంలో ఉంచింది.

ఎరుపాలెం, సూర్యాపేట మనసేనల స్వాధీనం

దాగివున్న రజాకార్లకై ఇంటింటా వేట

సైనికచర్యలపట్ల అధికారులసంతృప్తి

కర్నూల్, సెప్టెంబర్ 13: కర్నూల్ రంగంలో పోరాడుతున్న భారతసైన్యాలు నిజాం సంస్థానంలోని అలంపురం రైలుస్టేషనుదాటి చొచ్చుకొని పోయినవి. ఈ పురోగమనం సక్రమంగా సాగిపోతున్నదనీ తెలుస్తున్నది. సికింద్రాబాద్, గుంటకల్ వైపుల నుండి రావలసిన రైళ్ళేమీ ఈవేళ రాలేదు. ద్రోణాచలంనుండి ప్రయాణీకులను, తపాలను ప్రత్యేకబస్సులలో రవాణా చేస్తున్నారు.

విజయవాడ, సెప్టెంబరు13: ఇవాళ ఇండియా హైదరాబాద్ ఆగ్నేయ సరిహద్దున స్వయంగా పర్యటన మొనర్చి ఆసోసియేటెడ్ పత్రికా విలేఖరి రాయల్ ఇండియన్ విమానదళములు వరంగల్ విమానాశ్రయంద్ద మిలిటరీ స్థావరములపై బాంబులు వేసినట్లు, మధిరకు చేరిన వార్తలవలన తెలియుచున్నదని తెలిపినాడు.

విజయవాడ కరవైమైళ్ల దూరాన ఉన్న కోదాడగ్రామమును భారతసైన్యములబెటాలియన్ ఒకటి ఇవాళ ప్రొద్దునసే పట్టుకొనెను. సెప్టెంబరు 6 వ తారీఖున భారత సైన్యములకును హైదరాబాద్ సైన్యములకు సంఘర్షణ జరిగినదీ గ్రామములద్దనే.

ఈ విధముగా విజయవాడ నుంచి బయలుదేరిన రెండు గంటలలోగా, సైనిక దళములును, పోలీసుదళములను హైదరాబాద్ సంస్థానము లోపలికి, 50 మైళ్ళవరకును చొచ్చుకొనిపోయినవి. మధ్యాహ్నమగునప్పటికి మరొక 20 మైళ్ళు ముందుకు సాగి సూర్యాపేట చేరినవి.

నూర్గురురజాకార్ల ఖైదీ

సైనికదళములతోపాటు, పోలీసుదళములుకూడా, చర్యలలో పాల్గొనినందువలన, శీఘ్రముగా ఫలితములు సాధించనవకాశము కల్గినది. హైదరాబాద్ సంస్థాన భాగములో ముప్పదిమైళ్ళ పొడుగున రైల్వేమార్గము, బెజవాడనుంచి మధిర వరకు, మన సైన్యముల వశమైనది. సంస్థాన భూభాగములో 125 చదరపుమైళ్ళవంతటనూ మేక భారత సాయుధ పోలీసు దళాలు రజాకార్లకై గాలించివేసినవి.

(రెండవ పేజీ చూడుడు)

ఢిల్లీలో నిజాం ఏజెంట్ జనరల్ నిర్బంధం

ఢిల్లీ, సెప్టెంబరు 13: ఈ సాయంత్రం ఢిల్లీలో నైజాం రాజభవనమును కాపలా కాయుచున్న నిజాం సంస్థాన సైనికపటాలమును, భారతీయ మిలిటరీ పోలీసులు నిరాయుధంచేసి, భవనముచుట్టూ కాపలా బందోబస్తు యేర్పాటుచేసిరి. నిజాం ఏజంట్ జనరల్ యస్. యం. రజ్వీ, ఆయన ఉద్యోగులు అంతా భవనంలోనే ఉంటున్నారు.

భారత ఏజెంట్ జనరల్ కె. యం. మున్షీని, ఆయన ఉద్యోగులను గ్రీన్‌లాండ్ హోటల్‌కు బదిలీచేసినని తెలిసినతరువాతనే, భారతప్రభుత్వం యీ చర్య తీసుకొన్నది.

కొల్హాపూరులో క్రొత్త ఆజ్ఞలు

కొల్హాపూర్, సెప్టెంబర్ 13: పాకిస్థాన్ నుండిగాని, హైదరాబాదు నుండి కొల్హాపూరుకు వచ్చే ఎవరైనా, వచ్చిన 12 గంటలలోగా దగ్గర పోలీసు స్టేషనుకు తమ రాకను గూర్చి తెలియజేయవలెనని, వారివద్దనే నివసించుగోరు తున్నారో వారు కూడ దగ్గర పోలీసు స్టేషనుకు తెలియపరచ వలెననీ కొల్హాపూరు జిల్లా మేజస్ట్రేటు ఆజ్ఞాపించెను.

బలాలతో డ్వాటు

ఆక్రమిత గ్రామాలలో, పట్టణాలలో ప్రజల హృదయపూర్వక స్వాగతం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: నైజాం సంస్థానంలో ప్రవేశించిన భారత సేనలు వివిధ దిశల నుండి సికింద్రాబాదువైకి క్రమపద్ధతిన అప్రతిహతముగ పురోగమనము సాగించుచున్నవని నేటిదినము ఇక్కడకు చేరిన వార్తలు తెలియజేయుచున్నవి.

ఔరంగాబాదు ప్రాంతమున జాల్నా పట్టణముపైకి పురోగమించుచున్న భారత పటాలము, రజాకార్లు, నైజాం సైనికులు సాగించిన తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొని వారిని లొంగదీసినది. సంస్థాన సైనికులకు, రజాకార్లకు విపరీతనష్టము వాటిల్లినది. ఈ ప్రతిఘటనను అధిగమించిన భారత సైనికదళము ముందుకు సాగిపోవుచున్నది.

త్రిభాషాప్రాంతాలుగా సంస్థాన పాలన

కేంద్రప్రభుత్వనిర్ణయము

చెన్నపురి, సెప్టెంబరు 14: హైద్రాబాదులో ఆక్రమింపబడిన ప్రాంతాలను భాషాప్రయుక్తంగా ప్రకృతము ఆయా రాష్ట్రాలకు వప్పగించుటకు భారతప్రభుత్వమువారు తీర్మానించిరని తెలియుచున్నది. మద్రాసు రాష్ట్రానికి 8 తెలుగుజిల్లాలు వప్పగింపబడును.

కృష్ణాజిల్లా భద్రతాచర్యలు

విజయవాడ, సెప్టెంబరు 14: ప్రస్తుతం విజయవాడలో మకాంచేసియున్న కృష్ణా జిల్లా కలెక్టరు ఆర్. ఎస్. మాయప్పన్ జిల్లా అంతటా శాంతి రక్షణకై జాగ్రత చర్యలను కట్టుదిట్టం చేసెను. జిల్లాలోని ముఖ్య ప్రదేశాలలోను, కీలక ప్రదేశాలలోను పోలీసుబందోబస్తు అధికంచేయబడెను.

నాజిముద్దీన్ పాకిస్థాన్ గవర్నర్ జనరల్

అధికార ప్రకటన

కరాచీ, సెప్టెం 14: తూర్పు బెంగాల్ ప్రధాని ఖ్వాజా నాజిముద్దీన్ పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌గా నియమింపబడినట్లు ఈ ఉదయం 10-40 గంటలకు అధికారప్రకటన వెలువడినది.

కరాచీ, సెప్టెంబరు 14: పాకిస్తాను ప్రభుత్వ కార్యాలయము యీ క్రింది రీతిగా నేడు ప్రకటించెను.

కాయిదే అజాం మహమ్మదాలీ జిన్నాగారి మరణమువల్ల పాకిస్తాను గవర్నరు జనరలు పదవి ఖాళీయైనందున యీ పదవియందు తాత్కాలిక గవర్నరు జనరలుగా జార్జిరాజు ఖ్వాజా నజీముద్దీనుగారిని పాకిస్తాను ప్రధానమంత్రి సలహా ననుసరించినియమించిరి.

దేశంలో ప్రమాదస్థితి

గవర్నర్ జనరల్ విశేషాధికారాలు: ప్రత్యేక ఆర్డినెన్సు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13. భారతదేశమంతటా "ప్రమాదభరితమైన అసాధారణ పరిస్థితి" ఏర్పడినదని గవర్నరు జనరల్ నేడు ఆర్డినెన్సును జారీచేసెను.

"1935 భారతప్రభుత్వ శాసనంలోని 102 వ సెక్షనుక్రింద భారత గవర్నరు-జనరల్ సైన్యసేనను, అంతః కల్లోలములవలన ఇండియా భద్రతకు భంగంకలుగుతుందని విశ్వసిస్తున్నందున, ఈ ఆర్డినెన్సుద్వారా, ఇండియాఅంతటా, "తీవ్ర ప్రమాదపరిస్థితి" ఏర్పడినదని ప్రకటించుచున్నాను."

హైదరాబాదుపై దండయాత్ర, దాని వలన రాగల ఫలితములదృష్ట్యా, ముందు జాగ్రత్తలాఅనే నేటి ఆర్డినెన్సు ప్రకటింపబడినదని ఇక్కడ వ్యాఖ్యానింపబడుచున్నది.

102 వ సెక్షనుక్రింద అసాధారణ ప్రమాదపరిస్థితి రెండు సందర్భాలలో ప్రకటింపబడవచ్చును. ఒకటి, నిష్ఫలైన యుద్ధసమయం. రెండు, తీవ్రమైన అంతఃకల్లోలాల సమయం. ప్రస్తుతసమయం యుద్ధం కానేకాదు ఇది కేవలం అంతఃకల్లోలాల వలన ఇండియాకు భద్రతాభంగం కలుగగల సమయం గనుక మాత్రమే ఆర్డినెన్సు ప్రకటింపబడినది.

ఆర్డినెన్సుప్రకారము, రాష్ట్రప్రభుత్వ విషయాలపైకూడా గవర్నరు జనరలుకు సంపూర్ణ శాసననిర్మాణాధికారం సంక్రమించును.

కొన్ని ముఖ్యవిషయాలపై శాసనములను నిర్మిస్తూ, లేదు మరికొన్ని ఆర్డినెన్సులు జారీకావచ్చునని తెలుస్తున్నది.

ఖమ్మమెట్టు పరిసరాల్లో భారత సేనలు

విజయవాడ, సెప్టెంబరు 14: నిన్న బోనకల్లును ఆక్రమించిన భారతసేనాదళము ఖమ్మమెట్టు పరిహద్దులకు నేడుదయం చేరెను. అచట నైజాము సేనలతో సంఘర్షించెను.

ఈ రంగములో పరిహద్దులందు విస్తరించిన నిజాము సేనలు ఖమ్మమెట్టు వైపుకు వెనుకకు మరలినవి. పెద్ద పోరాటం జరుగుటకు అచట మరికొన్ని నిజాము సేనలు చేర్చబడెనని తెలియుచున్నది.

తూర్పు పంజాబ్ ప్రధాని

సిమ్లా, సెప్టెంబర్ 13: తూర్పుపంజాబ్ ప్రధాని డా॥ గోపీచంద్ భార్గవా ఈవేళ ప్రజలకొక విజ్ఞప్తిచేయుచూ, బాహ్యశత్రువులనుండి దేశాన్ని రక్షించకలెననీ, దేశంలో అంతరంగికంగా వివిధ మతముల మధ్యనూ, కార్మికుల, యజమానుల మధ్యనూ కలహాలు రాకుండా చూడవలెననీ హెచ్చరించెను.

HINTS FOR HEALTH

Sound Sleep an important factor.....

మంచి ఆరోగ్యంగామందుటకు గాఢనిద్ర అత్యావసరము. మరునాటి ఉదయం ఉత్సాహంగా పనిచేయటానికి, శరీరం,నరములు, మెదడు గాఢనిద్రపై ఆధారపడియుండును. అదేమాదిరి శరీరపు చర్మ ఆరోగ్యమును నిలబెట్టుకొనుటకు ముఖ్యవసరమైనది మేలి రకపు లిండా సోప్.

దాని పుష్కలమైన నురుగు శరీరములోనికి చొచ్చుకొని పోయి, అచటి మలినము, చెమటనుపోగొట్టి చర్మమును ముఖమును మృదులపరచును. దానిని రోజూ వాడండి



మలబార్ లిండా సబ్బు

FAS L-3

వెజిటబిల్ సోప్ వర్క్స్

ప్రొప్రైటర్లు: సేట్. N.P.t.Co., కాలికట్..బాంబే-2.మదరాస్ 1.



కూపర్ యింజన్లు 25-30 హెచ్.పి

వెంటనే డెలివరీకి దొరకును.

వివరములకు: కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్., సతారా రోడ్డు, ఎం. ఎస్. ఎం. రైల్వే.

విల్స్ సిజర్స్

ఎంతో హాయిగొలిపే సిగరెట్లు

10 సిగరెట్ల ప్యాకెట్ 1-కి 5-అణాలు.

అమలులో నున్నదోల స్థానికపుపన్ను అదనము,

★

W D. & H O. WILLS, BRISTOL & LONDON

S/176

తెనాలి పురపాలక సంఘ సమావేశం

ప్రభుత్వ నోటీసుపై చర్చ

తెనాలి, సెప్టెంబరు 11: ఈ పురపాలకసంఘ సమావేశం మున్న మధ్యాహ్నం 11 గంటలకు చైర్మన్ కాబి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది. సభకు 26 మంది సభ్యులు మాత్రమే వచ్చిరి. ప్రథమంలో తెనాలి పురపాలక సంఘమును ఒక సంవత్సరంపాటు ఎందుకు రద్దుపరచగూడదో తెలుపవలసినదిగా వచ్చిన ప్రభుత్వంవారి నోటీసునుగురించి చర్చ జరిగినది. ఇప్పటికైనా అందరం కలసి ఒక తీర్మానంచేసి పంపితే బాగుంటుందని అధ్యక్షులు సభ్యులకు విజ్ఞప్తి గావించిరి. అందుపై 14 మంది సభ్యులతో గూడిన మెజార్టీ పార్టీ నుండి గుమ్మడి కృష్ణారావుగారు ఈ క్రింది తీర్మానము ప్రవేశపెట్టిరి. "ప్రభుత్వంవారు యీ పురపాలకసంఘమును ఒక సంవత్సరంవరకు ఎందుకు రద్దుపరచగూడదో కారణము తెలుపవలసినదని పంపిన ఆర్డరును చదువుటకు యీసంఘమువారు చాల చింతిల్లుచూ చైర్మన్‌గారి కొన్ని చర్యలను ఆక్షేపించుచూ పంపబడిన ఆర్జీలను చూచి సంఘమును రద్దుచేయుదమనుట న్యాయముగాదని యీ సంఘంవారి అభిప్రాయము. సంఘములో హెచ్చుమంది చైర్మన్‌గారి చర్యలపై తమ అసమ్మతిని తెలియపరచుటకున్నూ, వారు సభ్యులను సక్రమముగా మాటకపోవుచున్నందునతమ అసమ్మతి తెలియబరచుటకై కొన్ని కమిటీలకు హాజరు కాకపోవుటయు బడ్జెట్టు సమావేశములలో హాయిదాలు ప్రతిపాదింపబడినవేగాని, సంఘంపని జరుగగూడదనిగాని, బాధ్యతలు నిర్వర్తించకగాని వ్యవహరించి యుండలేదని, యీ సంఘంవారు ప్రభుత్వంవారికి సవినయముగ విన్నవించుకొనుచున్నారు. కాబట్టి యీ సంఘంవారికి సమ్మతమైన మరియొక చైర్మన్‌ను ఎన్నుకొనుటకు సక్రమ పరిపాలనకు అవకాశములుగలిగేయగలందులకు ప్రభుత్వంవారిని కోరుచున్నారు." దీనిని కంచి వరదరాజులుగారు బలపర్చిరి. ఉపద్రష్ట వెంకటరామయ్యగారు ఎదిరించుచూ యిది చైర్మన్‌గారిపై అవిశ్వాసము ప్రకటించునదిగాన దీనిని త్రోసివేయవలసినదిగా పాయింట్ ఆఫ్ ఆర్డరును ప్రతిపాదించిరి. దానిపై చైర్మన్‌గారు పై తీర్మానమును త్రోసివేసిరి. తరువాత గోపరాజు కృష్ణమూర్తిగారు యీ కింది తీర్మానాన్ని ప్రవేశపెట్టిరి.

"పురపాలక సంఘపరిపాలనలో పార్టీలున్నమాట నిజముకాదు. కాని కొంతమంది సభ్యులు చైర్మన్‌గారిమీద ఆర్జీలు పెట్టినమాట నిజమేయున్నది. ఆ ఆర్జీల వల్ల పరిపాలనకు యే విధమైన ప్రతిబంధకములు కలిగియుండలేదు. ఈ సంఘం చాలా పర్యాయములు సమావేశమై అనేక అంశములను జాగ్రత్తగా విచారించి తీర్మానించి యున్నారు. యీ పట్టణమునకు కావలసిన శాశ్వతమైన పనులు జరిపించవలసినదిగా కూడ సంఘంవారు గత మూర్నెలలోనే తీర్మానించియున్నారు. లోకల్ బోర్డు ఇన్‌స్పెక్టరుగారు 12-5-48, 6-8-48 తేదీలందు పంపిన సమీక్షలే వాటికి స్పష్టమైన ఆధారము. మెజారిటి సభ్యుల తగవులు చైర్మన్‌గారిమీద అయివున్నవి గాని పరిపాలన సక్రమముగా అమలుజరుగకుండా వుండవలెనని వారి వుద్దేశ్యముకాదు. అట్టిది పరిపాలన సరిగా అమలుజరుపకుండా ఉండినచో అధికార నిర్వాహకులవల్ల జరిగియుండవలెనుగాని సంఘంవారివల్ల కాదు. అవసరమని ఎంచినచో చైర్మన్‌గారిపై చర్యతీసికోవలెనే గాని సంఘంమీద కాదని ప్రభుత్వమును కోరుచున్నాము. యీకముందుకూడ సంఘం సక్రమముగా పరిపాలించుకొనుటకు సిద్ధముగావున్నది. 26-2-48, 11-3-48, 22-3-48 తేదీలలో సంఘ సమావేశము, వాయిదావేయుటకు సక్రమమైన కారణములు ఆ తీర్మానములలోనె చెప్పబడియున్నవి ఆ కారణములు శాస్త్రసమ్మతమైయున్నవి. ఆ తీర్మానముల నకళ్లను ఇందుతో పంపుకొనుచున్నాము. దీపముల సౌకర్యసంఘం సమావేశం రోజున సభ్యులు హాజరుకాని కారణములు అసాధారణములైయున్నవి తర్వాత 31-5-48 తేదిన జరిగిన పైసంఘ సమావేశంలో వారిర్వురు వారు నిర్వహించియున్నారు గాన ఈ కవున్నిలువారిచ్చు జవాబులను ప్రభుత్వంవారు విచారించి చైర్మన్‌గారిమీద చేసిన ఆరోపణలకు సంఘమును రద్దుచేయకుండా వుండగలందులకు కోరుచున్నాము. దీనిని రాలి వెంకటసుబ్బయ్యగారు బలపరచిరి. పి. రాయిగారు వ్యతిరేకించిరి. తీర్మానము వోటుకుపెట్టగా అనుకూలముగా 18 మంది ప్రతికూలముగా 4 గురు వోటుచేసిరి. ఇద్దరు తటస్థముగా నుండిరి. చైర్మన్‌గారు వోటుచేయలేదు.

(సం వి.)

మదరాసు అసెంబ్లీ

రామపాదసాగర పరిశోధన గూర్చి ప్రశ్నలు

చెన్నపట్నం, సెప్టెంబర్ 18: నేడు చెన్నపట్నం శాసనసభలో రామపాదసాగర నిర్మాణసంబంధమైన పరిశోధన వివరములపై శ్రీ లింగరాజు అడిగిన ప్రశ్నకి విధముగా మంత్రి శ్రీ భక్తవత్సలం చెప్పిరి: 1946-48 లో ప్రాజెక్టును నిర్మింపవలసినచోటగల మట్టిని పరిశీలించిరి. ప్రాజెక్టుయొక్క ప్లానునుచేసి ఒకచిన్న నమూనా ప్రాజెక్టును నిర్మించి పరిశోధనలను జరపుట శేర్పాటులు చేయబడినవి. నీటిలో మునిగిపోవు హైదరాబాదు సంస్థాన బొగ్గనుల ప్రాంతమును ప్రాజెక్టు పరిధిలోనుండి తప్పించుటమైనది. డా॥ టెల్జాఘి, సావేజ్ గారలు పరిశోధన విషయములో చేసిన సూచనల కనుగుణముగా ఏర్పాటులు జరిగినవి. ప్రాజెక్టు ప్రదేశములో వివిధ లోతులందుగలమట్టిని తీసి, దానిపై సిమెంట్ కాంక్రీట్ నిలకడను గురించికూడా పరిశోధనలు జరిగినవి. ప్రాజెక్టు ప్రదేశపు మట్టి భరించగలపీడనను నిర్ణయించిరి. 1947 ఏప్రిల్‌లో ప్రాజెక్టు ప్లానును నిర్మాణవివరములతోసహా జెన్వర్‌లోని అంతర్జాతీయ ఇంజనీరింగ్ కంపెనీకి పంపటమైనది. ప్రొఫెసర్ స్ట్రాబ్, నదీప్రవాహపు టొత్తిడిని, భూసారబలమునుగూర్చి తయారుచేయుమనినవివరములు తయారుచేయబడినవి. నమూనా నిర్మాణములపై ఇట్టి ఒత్తిడిలు ఏ విధముగా ప్రవర్తించునో, డా॥ స్ట్రాబ్ ఆధ్వర్యము క్రింద అమెరికాలోని మినిసోటాలో పరిశోధనలుఏర్పాటుచేయబడినవి. జెన్వర్‌లో ఆఖరుసారిగా ప్రాజెక్టు ప్లాను తయారు చేయబడినది. నీటితోను, సిమెంటుతోను, నీరును తీసివేసినప్పుడు భూసారమెట్లు పరివర్తనచెందునో పరిశోధన జరిగినది. చెన్నపట్నములోని కాంక్రీట్ లెజొలిటరీలో అనేక పరిశోధనలు జరిగినవి. వివరము లన్నియు సేకరించబడి, ప్లాను, నిర్మాణ విధానము తయారుచేయబడినది.

నిర్మాణసందర్భములో నీటిక్రింద మునిగిపోవు ప్రాంతములను స్వాధీనపరిచి, ప్రాజెక్టునుంచి వెలువడు రెండు పెద్దకాలువల ప్లానులను, కృష్ణానదికి అడ్డముగా కాలవ నీరును తీసికొనుటకు వలసిన ప్లానులను అంచనాలను తయారుచేసిరి.

ఈ ప్రాజెక్టుకు సంబంధముగా 1947 సం॥ ఆగస్టునుండి 1948 జూనువరకు రూ. 1758866 వ్యయమైనది.

శ్రీ లింగరాజు: ఈ నిర్మాణమునకు సంబంధించిన పనులు సుకరముగా జరుపవీలుగా నుండుటకు నిడదవోలునుండి ప్రాజెక్టు స్థలమునకు రైల్వేమార్గము వేయుట ఆలోచనలో నున్నదా?

స: యీ విషయమై మదరాసు ప్రభుత్వము యిదివరకే కేంద్రప్రభుత్వమునకు వ్రాసి ప్రత్యుత్తరము నిరీక్షిస్తున్నది.

శ్రీ కాళేశ్వరరావు: రాజమహేంద్రవరములో జరిగిన రామపాదసాగరు మహాసభవారు వెంటనే ప్రాజెక్టు నిర్మాణమునకు రూ 50 లక్షలు మంజూరు చేయవలసినదనియు ప్రాజెక్టు ప్రారంభోత్సవము నెహ్రూ గారిచే జరిపించవలెనని గానించిన తీర్మానములు ప్రభుత్వమునకు అందినవా?

స: ఆ సభ తీర్మానాలు అందినవి. కాని ప్రాజెక్టుకు ప్రభుత్వము ఎంత సాంకేతను చేయనున్నదని గాని, ఎవరు ప్రారంభోత్సవము జరిపెదరని గాని యిప్పుడే నిర్ధారణగా చెప్పమంటే సాధ్యపడదు.

డి. వి. రామస్వామి: ప్రాజెక్టుకు కావలసిన యంత్రాలకు అమెరికాలో అర్డరుపెట్టుట జరిగినా?

స: అవిషయమై వేరేప్రశ్న వెయ్యండి.

వంశధారప్రాజెక్టు నిర్మాణ పరిశోధనలు

శ్రీగరిమెళ్ల కుమారస్వామి వంశధార నిర్మాణ పరిశోధనలెంతవరకు వచ్చినవని అడిగిరి. మంత్రి శ్రీ భక్తవత్సలం సమాధానముగా ప్రాథమిక పరిశోధన జరిగినదనియు, దానిపై ప్రభుత్వమింకనూ యెట్టి నిశ్చయములను చేయలేదనియు చెప్పిరి. ప్రాథమిక పరిశోధనలో ప్రాజెక్టు నిర్మాణమునకై కొన్ని ప్రదేశములు సూచింపబడినవి. 1. అవి. మీరమండలం. 2. మండవాపురం 3. సింగిడి. నిర్మాణప్రదేశమును, నిర్మాణపు వివరములను, ప్లానులను తయారుచేయవలసియున్నదనిమంత్రిగారు చెప్పిరి.

శ్రీకుమారస్వామి. ఈ ప్రాజెక్టు క్రింద ఎంత భూమి సాగులోనికి రాగలదని అడుగగా, మంత్రిగారు 225 వేల ఎకరములు అదనముగా సాగుక్రిందకు వచ్చునని యు, ప్రస్తుత మచట 43 వేల ఎకరములు సాగులోనున్నదనియు చెప్పిరి.

శ్రీదిగుమర్తి రామస్వామి స్థానిక నీటి వసతుల సంఘమువారి సూచనలేమి?

మంత్రి ప్రస్తులము చెప్పజాలను.

శ్రీకొక్కొండ రామమూర్తి: ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్మాణ జాబితాలో వంశధారయున్నదా?

మంత్రి ఉన్నది.

నాన్ స్టాండర్డ్ మెటీరియల్

జనాబ్ అబ్దుల్ సలాం, నాన్‌స్టాండర్డ్ సిమెంట్‌నగాని, తెల్ల సిమెంటునుగాని తయారుచేయుటకు ప్రభుత్వమువారు ఏర్పాటులు చేయుచున్నారా అని అడుగగా, ఏర్పాటులను చేయుటలేదనియు, కాశీ పారిశ్రామిక కార్యక్రమ సూచన సంఘమువారు మాగ్నసైట్ నుంచి తెల్ల సిమెంట్‌ను తయారుచేయుటకై పరిశోధనలు చేయమని సూచించినవారనియు, ఆ విషయమై పరీక్షించుచున్నామనియు మంత్రిగారు చెప్పిరి. ఉన్న సిమెంట్ కంపెనీల నభివృద్ధిచేయుచున్నామనియు, క్రొత్త కంపెనీలకు ప్రోత్సాహమిచ్చుచున్నామనియు కూడా మంత్రిగారు చెప్పిరి.

రాజకీయ బాధితులకు వ్యవసాయ ఖర్చులు

రాజకీయబాధితులకు ప్రభుత్వము ఉచితముగా నొసగే భూములు వ్యవసాయం చేయుటకు ప్రారంభములో కావలసిన ఖర్చులకుగాను పైకం గ్రాంటు కోరుతూ విజ్ఞప్తులు అందినమాట వాస్తవమేననియు ఆ విషయమై ప్రభుత్వం యింకా యెట్టి ఉత్తరువు చేయలేదనియు సలాంగారి ప్రశ్నకు జవాబుగా రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు బదులుచెప్పిరి. శ్రీ బి. యస్. మూర్తి:-రాజకీయ బాధితులలో అనేకులు చాలా బీదవారై యున్నందున యిట్టి నగదుగ్రాంటు యిచ్చుటగూర్చి ప్రభుత్వం రే పద్ధతి అవలంబింపదలచియున్నది?

స:-ఆసంగతిగూర్చి యిప్పుడే సమాధానమివ్వబడినది.

శ్రీ కే. టి. కోసల్రామ్:-రాజకీయ బాధితులకు భూములకు బదులు పెన్షను యిచ్చేవిషయము ఆలోచించరాదా?

మంత్రి: సూచనను ఆలోచించిమానడమైనది.

సలాం: హైదరులో చనిపోయిన రాజకీయబాధితుల కుటుంబాలకు ప్రభుత్వమేమైనా సహాయం చేయునా?

మంత్రి: హైదరులో చనిపోయిన రాజకీయ బాధితుల వంశాలకు కొంత పరిహారము యిదివరకే యివ్వబడెను. అట్టి రాజకీయ బాధితుల కుటుంబాలకుకూడా యీ భూముల గ్రాంటు యివ్వవలసును. కారాగృహములలోనేగాక బయట చనిపోయిన రాజకీయ బాధితుల కుటుంబాలకుకూడా యీ పద్ధతి వర్తించగలదు.

శ్రీ యస్. యస్. వరదాచారి: భూములిచ్చే విషయమై యుండే నియమాలను సరిగా అనుసరించి కాంగ్రెస్ ప్రతిష్టకు భంగం రాకుండా చూడవలెనని సూచించిరి.

స: కాంగ్రెస్ ప్రతిష్ఠను కాపాడవలెనని గౌరవసభ్యునికి యున్నంత ఆక్కరనాకుకూడా లేకపోలేదు.

శ్రీ కోసల్రాం: మంత్రులెవరైనా భూములకై దరఖాస్తు పెట్టినారా?

స: దరఖాస్తులన్నీ జిల్లా కలెక్టరుల వద్ద యున్నందున ఆసంగతి తెలుపుటకు ఇపుడు సాధ్యపడదు.

సినిమాభవనాలకు సామగ్రిసప్లయి

సినిమాభవనాలు కట్టుటకు సిమంటు తక్కువ ఇనుము మున్నగు సామగ్రి యివ్వకూడదని కేంద్రప్రభుత్వము సూచనపంపియున్నదని సలాంగారి ప్రశ్నకు సమాధానముగా పరిశ్రమల మంత్రిగారు చెప్పిరి.

శ్రీ మూర్తి:-ఆయోజన విద్యార్థులకి సినిమాలు దొహదమిచ్చుచుండ అట్టి భవనాల నిర్మాణమును ప్రోత్సహించుట అవసరముకదా?

మంత్రి:-న్యూస్ రీల్సు మొదలగు పబ్లికు కట్టడములు అవసరములకు మొట్టమొదటను తరువాత ప్రైవేటు భవనాలకు ప్రాధాన్యముయివ్వబడుచున్నది. ముఖ్యమైన పనులకు తప్ప సినిమా భవనాల నిర్మాణమును ప్రభుత్వము ప్రోత్సహింపదలచలేదు. కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా యిదివరకు సినిమా భవనాల నిర్మాణమునకు గ్రాంటుచేసిన సామగ్రి అదేపనికి వినియోగమగుచున్నదో లేదో గమనించుచు చర్య తీసుకొనుట సాధ్యపడని కార్యమనియు అట్టిపనికియిచ్చిన సామగ్రి వాడకుండా మిగిలియున్ననూ ప్రభుత్వము దానిని తీసుకొనదలచలేదనియు మంత్రిగారు చెప్పిరి.

కాట్పాడి సమీపంలో గూడ్సుబండిపట్టా తొలగెను

రైళ్లు రాకపోకలకు ఆలస్యం

చెన్నపట్నం, సెప్టెంబరు 18: ఒక గూడ్సుబండి యీదినం కాట్పాడి, తిరువలంస్టేషను మధ్య పట్టాలు తొలగిన కారణమున బెంగ్లూరుమెయిలు, ఎక్స్‌ప్రెస్ నీలగిరి ఎక్స్‌ప్రెస్ మలబార్ ఎక్స్‌ప్రెస్ మున్నగు బండ్లు రాకపోకలకు ఆటంకమేర్పడెను. మధ్యాహ్నం 1-30 గంటలకు యీ ఆటంకముతొలగి రైలు బాగైనది. చెన్నపట్నం రావలసిన మలబారు ఎక్స్‌ప్రెస్ ఆలస్యముగా యీ సాయంకాలం 4-30 గంటలకు రానున్నది. ఆ తరువాత బెంగ్లూరు మెయిలు నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతోను, బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్, కొచ్చి ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సహా మరాగలవు.

మీకారును శక్తిమంతమైన బత్తాయి స్థితిలో నుంచనియ్యండి



మరలవిషయమై శ్రద్ధవహించడం మూలంగా, అత్యధికమైన మైళ్లు ప్రయాణాన్ని సాధించండి. మమ్మల్ని మీకారును అతి ప్రయోజనకరమైన స్థితిలోపెట్టి, నడుస్తూ ఉండేటట్లు చెయ్యనియ్యండి. ఈపనిని సరిగాచేసే సుశిక్షితులైన మెకానిక్సు సిబ్బందియూ, నవీన సాధన సామగ్రియున్నూ మాకు కలవు.

ది మోటార్ అండ్ జెనరల్ ట్రేడింగ్ కో, బెజవాడ.

హెడ్ ఆఫీసు: మదరాస్

మీకారును మా సేవ దానిని దగ్గర స్థితిలో ఉంచుతుంది

MG21.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడుఅండ్ బ్రదర్స్

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి,

తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగలియపిళ్లైవీధి, తెప్పకుళం. P.O.

Manufacturers

తంతి: 'ART' తిరుచినాపల్లి.

ఆభరణాలకు శ్రేష్ఠమైనది!

ఆర్టు స్పెషల్ వజ్రములు (రిజిస్టర్డు)

తిరుచ్చి ఆర్టు డైమండ్ వర్క్సు

ప్రొప్రయిటరు: వి. వి. రామయ్యర్,

130, పెద్ద సారాస్త్రీవీధి, తిరుచినాపల్లి.

మూలుబేపులు, లాంపు వత్తులు, అల్లికతాళ్ళు, కట్టుదారపు బంతులు మొదలైనవి తయారుచేయుదురు.

స్థాపన 1906

NATIONAL INDIAN LIFE INS. CO. LTD.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్

శ్రీ శ్రీ వీరేశ్వరరావు ముర్తీ, బి.ఏ.బి.ఎల్., బి.ఏ.ఎల్.ఎల్.బి. వారివల్ల స్థాపించినది.

హెడ్ ఆఫీసు 9 లార్డ్‌బజారు, మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా.

బెజవాడ ఆఫీసు: బిసెంటురోడు, బెజవాడ. మద్రాసుఆఫీసు: 334 తంబుచెట్టివీధి, జి.టి.మద్రాసు.

ట్యూటికోరిన్ ఆఫీసు: 233 గ్రేట్‌కాటన్‌రోడు, ట్యూటికోరిన్.

హైదరాబాద్ ఆఫీసు: 1101 సుల్తాన్‌బజార్ హైదరాబాద్ (దక్కన్.)

మదురై ఆఫీసు: వెస్టుటవర్ స్ట్రీట్, మదురై.

నిదర్శనాలు చూడడం ఆరోగ్యానికి భంగం. డబ్బు దండగ. జలుబు దగ్గులకు అమోఘ నివారిణి టుసనాల్ అనేకమంది యీ మందును వాడి సులభముగా రోగవిముక్తులైనారు. వీరి సలహాను అనుసరించండి.

TUSSANOL For COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

దొంగసారాయి తయారు

8 మంది అరెస్టు

నగరి, సెప్టెంబరు 11 : స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టరు, ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరుగార్లు పోలీసు సిబ్బందితో అడవి కొత్తూరు గ్రామానికి వెళ్లి దొంగసారాయి తయారుచేయుచున్న 8 మందిని అరెస్టుచేసి యిక్కడకు తీసుకొనివచ్చిరి. వీరు 4 డ్రాముల దొంగసారాయినికూడ అక్కడ పట్టుకొనిరి. (స్వ. వి.)

భాషాప్రయుక్త రాష్ట్రసమితి, ఆంధ్రశాఖ సర్వసభ్య సమావేశం యీ నెల 19 న విజయవాడ దివ్యజ్ఞాన సమాజభవనంలో జరుగును.

వేలం నోటీసు

ఎన్. ఎల్. జి. పాంటూన్ డిపో,

ట్యూటికొరిన్ నద్ద 1948-వ సంవత్సరం సెప్టెంబరు 24, 25 తేదీలలో ఉదయము 10 గంటలకు ప్రతిరోజు - అవసరముగా మిగిలిన పరికరములు అనగా పాంటూన్ సెల్సు, ఫ్లాట్‌కెటెడ్ స్టీల్ స్ట్రక్చర్లు ఇత్తడులు, ప్రొపల్షన్ యూనిట్లు మోటారు ఫీషింగ్ వెసెల్ - వెల్డింగ్ యెక్విప్‌మెంట్సు-ప్లాన్ బ్లాకులు- స్లాట్ అక్సెసరీలు- మిక్కిలి ఉపయోగకరములైన యితర అయిటములు, ఆర్. సి. (D) ఇన్‌స్ట్రక్షన్సు క్రింద చార్జిడ్ కో, గవర్నమెంటు ఆక్షనర్సు, మద్రాసు- 5 వారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

మినప పప్పు, పెసర పప్పు సప్లయి

ఎం. & ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ పాపులకు మినప పప్పు, పెసర పప్పు సప్లయి చేయుటకు దిగువ విధముగా సూపర్ స్క్రైబ్ చేసిన, సీల్డు కవర్లలో విడివిడిగా టెండర్లు కోరబడుచున్నవి. అని 27-9-48 తేది సాయంత్రము 3 గంటలవరకు మద్రాసు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే డిప్యూటి జనరల్ మేనేజరు (జి. ఎస్.) గారిచే తీసుకొనబడును.

సరుకు. టెండరుమీద సూపర్ స్క్రయిబ్ చేయవలసినది.

మినప పప్పు—"GS/OR/101/VI Tender for the Supply of Blackgram dhall.

పెసర పప్పు—"GS/247/OR. Tender for the Supply of Greengram dhall.

టెండర్లు నిర్ణీతఫారములో ఒక్కొక్క సరుకుకు విడివిడిగా పంపవలెను. టెండరు ఫారము ఖరీదు రు 1/- మద్రాసు, పార్కు టవునులోని యీరైల్వే పే-మాస్టరు అండు క్యాషియరువారికి చెల్లించవలెను. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణియార్డరు పోస్టల్ ఆర్డర్లు యాపత్తు ఈ రైల్వే పే-మాస్టరు అండ్ కాషియర్ వారి అడ్రెసుకు పంపవలెను.

టెండరు ఫారము క్రింద చెల్లించిన ఖరీదుకు పే-మాస్టరు అండ్ కాషియర్‌పల్ల జారిచేయబడు ఆఫీషియల్ రశీదును, దిగువ సంతకముదారు ఆఫీసులో చూపించి టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిద్దరి మరి యొకరికి మార్చుకొనగూడదు. దాని ఖరీదు వాపసు యివ్వబడదు.

Dy. General Manager, (G. S.)
11-9-48. Madras.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

మద్రాసు ఏరియాలో ఎం. అండ్ ఎస్.ఎం. రైల్వే గ్రెయిన్ పాపులకు చామదుంపలు, కంద సప్లయి

మద్రాసు ఏరియాలోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ పాపులకు 1948-వ సం॥ అక్టోబరుసెలలో ఈ సీజన్ తాజా సరుకు కేలు రకము 1450 కిశల చామదుంపలు, 1450 కిశల కంద సప్లయి చేయుటకు "GS/499/G of September 1948" అని సూపర్ స్క్రయిబ్ చేసిన సీల్డు టెండర్లు మద్రాసు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే డిప్యూటి జనరల్ మేనేజరు (జి. ఎస్.) గారిచే 20.9-48 సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును.

టెండరు నిర్ణీతఫారములో మాత్రమే పంపవలెను. మద్రాసు పి. టి. ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే తాలూకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద రు 1/- చెల్లించి నదరు రశీదును దిగువ సంతకముదారు ఆఫీసులో చూపించి టెండరు ఫారము పొందవచ్చును.

Dy. General Manager (GS)
10-9-48. Madras.

సూర్యాపేట, ఎర్రుపాలెము మన సేనల వశం

(1-వ పేజి తరువాయి)

నైజాం సంస్థానము, బెజవాడలమధ్య రోజూ తిరుగుచున్న ఒక్క రైలుమీద, సాయుధ పోలీసుదళములు స్వాధీనమొనర్చుకొని, ఆ రైలులో నూరుమంది రజాకార్లను ఖైదీలుగాచేసి, బెజవాడ తీసికొనివచ్చిరి.

యెర్రుపాలెంస్వాధీనం

ప్రత్యేక శకటం నందుకొన్న సాయుధ పోలీసుదళాలు, సరిహద్దు పోలీసుల సహాయముతో వాస్తర్ను రెంజి, డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీసు వి. సుబ్బరాయన్ నాయకత్వమున, ఈ ప్రొద్దున్న 5 గం.కు తమ సైనిక స్థావరమైన పెద్దాపురంనుండి బయలుదేరి, లారీలలో కొంతమారము ప్రయాణముచేసి, కాలినడకను, మరికొన్ని మైళ్ళు ప్రయాణముచేసి నైజాం సంస్థాన ప్రవేశములో మొదటి రైల్వేస్టేషనైన ఎఱ్ఱుపాలెం సైపుకు పురోగమించిరి. భారతీయ పోలీసుదళములు ఎఱ్ఱుపాలెంను సమీపించగానే చక్ర వ్యూహాకారమున పట్టణమును చుట్ట ముట్టినవి.

ఒకప్పుడు భాగ్యభోగ్యములతో తులతూగుతూ వందల గడపనుమించి గల్గిన ఈ గ్రామము రజాకార్ల దురంతములపాలై, పాడుపడిపోయి దాదాపు నిర్జనమైనట్లయిపోయినది. రజాకార్లు కొందరు పారిపోయి చెట్ల కొమ్మలపై దాగుకొనగా పోలీసు దళములు వారిపై కాల్పులు సాగించినవి. రజాకార్లు, అక్కడనుండి రైలుస్టేషను వైపుకు పరుగెత్తి స్టేషనుదాటి పొలముల కడ్డుపడి పారిపోసాగిరి.

ఎఱ్ఱుపాలెం గ్రామములోనికి భారతీయ దళములు ప్రవేశించునప్పటికి ఒక్క పిట్టకూడ ఊరిలో లేదు. అక్కడ ఇండ్లు జరిగిన దోపిడీలకు చిహ్నముగా తెరిచిన తలుపులతో చావురుమంటూ ఉన్నవి. నిండుగా పెరిగిన కూరగాయల తోటలో కూరలను కోయువారుకూడ లేనట్లేవది. పశువులు బీళ్ళలో యథేచ్ఛగా విహరించుచు, కట్టివేయువారు కూడా లేకుండ వదలబడి యున్నవి. ఇక్కడి చుట్టుపట్ల ప్రతి గ్రామమును ఇదే మాదిరిగ భయకంపితులై ప్రజలు గ్రామములను విడిచి పారిపోయి దాగుకొనిన పరిస్థితిలోనే ఉన్నవి.

ఊరిలో ప్రతిఇంటిని, దాగుకొన వీలున్న మూలమూలలను అన్నిటినీ పోలీసులు శోధించిరి, అక్కడనుంచి సాయుధ రక్షక దళములు యెఱ్ఱుబాలెం రైలుస్టేషను ప్రవేశించినది. స్టేషనులో స్టేషనుమాష్టరు కొద్ది మంది కూలీలుతప్ప మరెవ్వరునూ లేరు. స్టేషను స్థలమునంతను పరిశోధించగా అనేకమైన మందుగుండు తుపాకులు, తుపాకిగుళ్లు, పగ్గెటి కమ్మరంలో తయారైన బాకులు, గొడ్డళ్ళు మొదలైన ఆయుధములు దొరికినవి. ప్రొద్దున 7-30 గంటలకల్లా, స్టేషను పై భారతజాతీయ పతాక ప్రతిష్ఠజరిగినది. అంతవరకూ చెదరుగా దాగుకొనియున్న గ్రామస్థులు సంతోషముతో అచ్చట చేరి, "స్వతంత్ర భారత్‌కు జై, పండిట్ నెహ్రూకు జయ్" అని జయజయధ్వానాలొనర్చి, గత 18 నెలలుగా తమ్ము పీడించుచున్న రజాకార్ రాక్షసత్వమునుంచి విముక్తులను చేసినందుకు పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టరు, జనరల్ సుబ్బరాయన్‌కు తమ కృతజ్ఞతను తెలుపుకొనిరి.

మధిరకు పురోగమనం

ఎఱ్ఱుబాలెం స్వాధీనపరచుకొంగానే, పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టరు జనరల్ సుబ్బరాయన్, అప్పుడు సైజాం నుంచి రానున్న రైలుబండిని స్వాధీనపరచుకొని, అందులో సైన్యములను మధిరవైపు స్టేషనుకు నడిపించనిశ్చయించుకొనిరి. త్రోవలో రజాకార్లను గాలించి పట్టుకొనుటకై రైలు కొన్నిచోట్ల ఆగినది. ఖైదీలుగా దొరికినవారిద్దరు, మూడు తుపాకులు దొరికినవి. ఇటలీలో అతిసమీపంగా తయారైన తుపాకిగూడా ఒకటి వీటిలో గలదు.

మధిరకు వచ్చినప్పటికి, మన ఈ సాయుధపోలీసు దళాలు, బొమ్మకల్లు స్వాధీనమొనర్చుకొని వచ్చిన మన సైనికదళాలను చేరుకొన్నాయి.

బొమ్మకల్లు స్వాధీనము

ఈ సైనికదళము ప్రొద్దున్న నాలుగు గంటలకు, మధిరకు పడమరగా కొద్దిమైళ్ళ దూరములో ఉన్న లింగాలలో బయలుదేరి, నైరారోడ్డు వెంబడి ప్రయాణం చేస్తూ, రజాకార్ల బలీయ స్థావరాలను చుట్టుముట్టుకొనుచూ బయలుదేరినవి. 11 గురు రజాకార్లు సంఘర్షణలలో చనిపోయిరి. 21 గురు రజాకార్లు గాయములు తగిలి ఖైదీలుగా పట్టుబడిరి. ఈరజాకార్ల వద్ద మందుకూరు తుపాకులు, తుపాకిగుళ్లు, బాకులు, నవీన ఆయుధాలు, క్రొత్తగా ఇటలీలో తయారైన తుపాకులు దొరికినవి. బొమ్మకల్లు తెలవారుజామునే భారతసేనల వశమైనది.

సంస్థానములో మరొకదిక్కునుండి ప్రవేశించుచు, భారతీయ మెరుపు సైన్యాలు కోదాడవశపరచుకొని, సూర్యాపేట వైపుగా మధ్యాహ్నమునపుడే శీఘ్రగమనము సాగించినవి.

మధిరలో నూరుగురు రజాకార్లబంధీ

విజయవాడ సైన్యగమనములో నిర్ణీత సైనిక వ్యూహానుగుణ్యముగ సాయుధ పోలీసుదళములు కూడ రజాకార్లను గాలించు చర్యలు సాగించినవి. సైనిక దళములు, మధిర, ఎఱ్ఱుపాలెం స్టేషనులను రెంటిని సాయుధపోలీసుదళముల రక్షణలోనుంచి, ఖమ్మంమెట్టు వైపు సాగిపోయినవి. మధ్యాహ్నమునుండి సాయుధ పోలీసుదళములు రజాకార్లచే హింసింపబడి వారి ఆనుపానులెరిగిన స్టేటు కాంగ్రెస్ వలంటీర్ల సహాయముతో మధిరలో నూర్గురు రజాకార్లను బందీలుగా పట్టుకొని మధిరలో రజాకార్లు లేకుండా చేసిరి. ఈ రజాకార్లతో పాటు, రెండు బళ్ళమెత్తము, పాత, కొత్త ఆయుధ సామగ్రిఅంతా సాయుధపోలీసు దళములకైవసమయినది.

ఆ చుట్టుపట్ల పొదలలోనూ చెట్లలోనూ పారిపోయి దాగుకొనిన రజాకార్లను సాయుధ పోలీసుదళములు గాలించి పట్టుకొనిరి.

సాయంత్రమునకు ఈ రెండు స్థావరముల రక్షణకు పోలీసువర్యులకు తగినంత సిబ్బందిని నిలిపి, సుబ్బరాయన్ గారు, రజాకారు ఖైదీలను, హైదరాబాదువైపు బయలుదేరే ప్రయాణమాగిపోయిన ప్రయాణీకులను ఆ రైలులోనే బెజవాడ పంపిరి.

రైలు బెజవాడకు మరలివచ్చుచుండగా ప్రతిస్టేషనువద్దను గ్రామస్థులు వందలకొద్దీ స్టేషనులకు చేరి, రజాకారు భీభత్సమునుంచి తమను విముక్తులనుచేసినందుకు పోలీసులకు కృతజ్ఞతను తెలుపుతూ, సైనికులకు పోలీసులకు, పాలుఫలములు అర్పించుచూ వచ్చిరి. మన సైన్యములలోగాని సాయుధ పోలీసు దళాలలోగాని, ఈ నాటి చర్యలలో నష్టము లేమాత్రమును కలుగలేదు. యీ రోజున సైనికదళాలు, బందీలుగా పట్టుకొన్న రజాకార్లలో చాలమటుకు, సంయుక్తరాష్ట్రాముల ముస్లిములే. పూర్వము సైన్యములలో పనిచేసినవారే.

నేటి సైనికచర్యలపట్ల సంతృప్తి

ఇంతవరకూ జరిగిన సైనికచర్యలపట్ల అధికారవర్గాలు పరిపూర్ణముగా సంతృప్తి చెందిరి. ఇంతవరకూ, ఎక్కడనూ, రజాకార్లు సమూహబలముతో ఎదురుపడినిమాట నిజమే. కాని అవసరమైనచో చెదురుగా ఒక రిద్దరి చొప్పున లభ్యపడినవారు రజాకార్లనందరినీ బందీలుగా చేసి పట్టుకొనుటకే భారత సైన్యములు నిశ్చయించుకొన్నవి. మన సైన్యములకు, టాంకుదళములు, వైమానికదళములు, అద్భుతముగా సహకరించినవి.

ఇవాళ మధ్యాహ్నమంతయు ప్రొద్దున పట్టుకొనిన స్థానములను, స్థావరముగా నిలబెట్టుకొను ప్రయత్నములే సాగించుట జరిగినది. సాయుధ పోలీసుదళాలు ఈ రక్షణ శిక్షణలకే ఇచ్చట పూర్తిగా వినియోగింపబడుతున్నాయి.

బెజవాడ, పరిసరములన్నియు, గత ఆగస్టు 15 న ఎంత ఉత్సాహ సంతోషములతో నున్నవో అంతటి ఉత్సాహ సంతోషములను ప్రదర్శించినవి. మొదటి రజాకార్ ఖైదీల జట్టును మాచుటకై వచ్చిన జనముతో బెజవాడ స్టేషను క్రిక్కిరిసిపోయినది. ఖైదీలనెంట తిరిగివచ్చిన పోలీసులకు ప్రజలు హృదయపూర్వకాభినందనములు తెలిపిరి. పోలీసుదళములకు ఆనపానులు తెలుపుచూ అత్యధికప్రశంసా మొనరించుచున్న స్టేటుకాంగ్రెస్ వారు, అధిక సంతోషముతో పోలీసుల నభినందిస్తూ, రెండు రోజులలో మధిరతాలూకా ఆఫీసుపై భారత జాతీయ పతాకమును ప్రతిష్ఠించుటకునూ ఆ పతాకోత్సవము, జరుపుటకు సాయుధ పోలీసుదళముల నాయకత్వమువహించిన, పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టరు జనరలు వి. సుబ్బరాయన్ గారిని కోరుటకును నిశ్చయించుకొనిరి.

సరిహద్దులో ఆర్థికమంత్రి పర్యటన

కర్నూలు, సెప్టెంబరు 13: చెన్నరాష్ట్ర ఆర్థికమంత్రి గౌ॥ బెజవాడ గోపాలరెడ్డిగారు కర్నూలుజిల్లా కలెక్టరు ఎస్. జోసెఫ్‌రెడ్డి, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు ఎన్. శంకరరెడ్డి మొదలగువారు వెంటరాగా నిన్న కర్నూలు, హైదరాబాద్ సరిహద్దు ప్రాంతాలలో పర్యటించిరి. మంత్రిగారు సపరివారంగా పుదూరు గ్రామం చేరగానే సంస్థాన కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర రెడ్డిగారు మంత్రిగారికి అక్కడి పరిస్థితులను వివరించిరి. ప్రజలందరు ధైర్యంతో ఉండవలసిందనీ, తగినంతగా రక్షణ చర్యలు గైకొనబడినవనీ మంత్రిగారు చెప్పిరి.

కామన్సు సభలో తిరిగి హైదరాబాదుపై చర్చలు

లండను, సెప్టెంబరు 13 : హైద్రాబాదులోనికి జరిగిన భారతి సేనా ప్రవేశమును గూర్చి ఈ వారంలో కామన్సు సభలో ప్రభుత్వ ప్రతిపక్షం ప్రసక్తి తీసుకురావచ్చునని తెలుస్తున్నది.

బుధవారంనాడు, కన్సర్వేటివ్ ఉపనాయకుడు ఏంథోనీ ఈడెన్ ఈ ప్రస్తుతిని తప్పక తీసుకు వచ్చునని తెలుస్తున్నది. అల్లా హైదరాబాదు ప్రస్తావించిన పక్షంలో బ్రిటిష్ ప్రభుత్వం హైద్రాబాదు విషయమును చర్చించుటకు తమకు హక్కులేదని ఇదివరకు మా మాటలు గా ఉద్ఘాటిస్తున్నట్లే తిరిగి స్పష్టీకరించవచ్చును.

సమితి కార్యదర్శికి కేబిల్ వార్త

లండను, సెప్టెంబరు 13: హైదరాబాదుపైకి భారతిసేనలు దండెత్తినికనుక, ఈ పరిస్థితిలో ఈ సమస్యను చర్చించకవాయిదా వేయటం, ప్రస్తుత ఆపాయమును తీవ్రతరం చేయగలదని నిజాం విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి జహీర్ అహ్మద్ నేడు ఐక్యరాజ్యసమితికి కేబిల్ వార్తను పంపించెను.

నిజాం ప్రతినిధిగా ఆగస్టు ప్రారంభంలో లండనుకు వెళ్లిన జహీర్ అహ్మద్, గత 2 రోజులలో సమితి కార్యదర్శి ట్రిగ్వీలీకి పంపిన రెండు కేబిల్ వార్తలలో ఇది రెండవది. నిన్నటి కేబిల్ వార్త ఇండియా సైనికచర్యలు ప్రారంభించక ముందు ట్రిగ్వీలీ కందినది.

భద్రతామండలి ఈ సమస్యను చర్చించుట కెప్పుడు సమావేశమౌనుందో తేదీ తొందరగా తెలుపవలసినదని జహీర్ అహ్మద్ నేటి కేబిల్‌లో ట్రిగ్వీలీని కోరెను. నిన్నటి కేబిల్‌లో, భారత సేనలు దండయాత్రకు సిద్ధమౌతున్నవి కనుక సత్వరమే తమ ఫిర్యాదును చర్చింపవలసినదని భద్రతామండలి కోరబడినది.

ఈ కేబిల్ కోరికభద్రతామండలి సభ్యులకందరికీ, నేటిరాత్రి అందజేయబడినది.

సెప్టెంబరు 15 లోగా, తమఫిర్యాదును చర్చింపవలెనని నిజాంప్రతినిధి కేబిల్ భద్రతామండలిని కోరుచున్నది.

వచ్చేవారం జరుగబోయే పారిస్ సమావేశమునకు హాజరయ్యే నిమిత్తం నిజాం ప్రతినిధినర్తర జ రాండను ద్వారా విమాన మార్గాన వెళ్లుచున్నది.

భద్రతామండలి ఈ విషయమునుచర్చించుటకు వీలులేదని ఇండియా త్రోసివేయవచ్చునన్నభయం కొన్ని పారిస్ వర్గాలను కలతపెట్టుచున్నదనీ, ఆవిధంగా త్రోసివేస్తే, భద్రతామండలి ఇరుకులో పడగలదనీ రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఐక్యరాజ్యసమితి ఏమిచేయగలదో ఈ సమయంలో జోస్యంచెప్పుట కష్టం. కాని ఏకోవిధంగా యుద్ధవిరమణ సాధించిమధ్యవర్తి సంఘము నొకదానిని ఏర్పరచవచ్చునని మనం భావించవచ్చును.

అంతర్జాతీయ న్యాయస్థానమునకు హైదరాబాద్ ప్రతిపాదన

పారిస్, సెప్టెంబర్ 13 : ఇండియాతో తనకు ఏర్పడిన వివాదమును అంతర్జాతీయ న్యాయస్థానము పరిష్కరించ వలెనని హైదరాబాద్ ప్రతిపాదించినది. ఈ ప్రతిపాదనవలన చట్టరీత్యా ఒకసమస్య ఏర్పడినదని ఐక్యరాజ్యసమితి కార్యాలయోద్యోగి ఒకడు ఈ వేళ తెలియజేసిరి.

హైదరాబాద్ ప్రతిపాదనను విచారించవలసినదని భద్రతామండలికి, సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ పంపిఉన్నాడు. హైదరాబాద్‌ను స్వతంత్రదేశముగా పరిగణించవలెనా లేదా అన్న అంశమును భద్రతామండలి నిర్ణయించవలసిఉన్నది. స్వతంత్రదేశము మాత్రమే అంతర్జాతీయ న్యాయస్థానములో ఫిర్యాదుచేయగలదు.

భద్రతామండలి సెప్టెంబర్ 15 వ తేదీలోగా పారిస్‌లో సమావేశం, జరపబంగతవిధాల జరగదని ఆఉద్యోగి తెలియజేసెను.

బ్రిటిష్ ఉద్యోగుల రాజీనామా?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : హైదరాబాద్ సంస్థాన సైన్యంలోని బ్రిటిషు ఉద్యోగులందరూ రాజీనామా నిచ్చినట్లు నేటిరాత్రి తెలియవచ్చినది. ఈ విషయాన్ని ధృవపరుస్తూ ఢిల్లీలోని బ్రిటిషు హైకమిషనర్ కార్యాలయానికి ఇంతవరకు ఏమీ తెలియనప్పటికీ, ఇండియాతో యుద్ధంవస్తే ఉద్యోగులకు రాజీనామా నివ్వవలసినదని తాము లోగడ ఇచ్చిన సలహాను వారు పాటించినట్లే తెలుస్తున్నదని హైకమిషనర్ కార్యాలయానికి తెలిసినట్లు అభిజ్ఞవర్గాలు చెప్పుచున్నారు.

నిజాం సైన్యంలో బ్రిటిషు ఉద్యోగులు 10 మంది మాత్రం వున్నారని తెలుస్తున్నది.

హైదరాబాదులో భారత సేనల పురోగమనము

(1-వ పేజి తరువాయి)

నుంచి ఒక్కుమ్మడిగా సికింద్రాబాద్‌పై పురోగమనం ప్రారంభించి, అన్ని దిక్కులలోనూ, షుమారు 50 మైళ్లు సంస్థాన భూభాగములోనికి చొచ్చుకొని పోయినవి. నిర్ణీత కార్యక్రమం ప్రకారం మన సేనలు తొలి లక్ష్యములను సాధించినవనే చెప్పవచ్చు :

శతఘ్నులు, విమానములు మనసేనలకు అండగా ఉంటూ రోజంతా శత్రుస్థావరములపై దెబ్బతీయుచూ ఉన్నవి.

ఇంతవరకు మనసేనలకై వశమైన పట్టణములలో చరిత్ర ప్రసిద్ధికెక్కిన పుణ్యక్షేత్రము తుంగభద్ర పూర్ ఒకటి. ఇది షోలాపూర్ ప్రాంతములో నున్నది. షోలాపూర్ ప్రాంతములోనే ఉన్న నలదుర్గ ఆక్రమణ సందర్భములో, మనసేనలు భీమణ శత్రుప్రతిఘటన నెదుర్కొన వలసి వచ్చెనని, తీవ్రపోరాటానంతరమే, నలదుర్గ ఆక్రమించుకొనుట జరిగెనని తెలియుచున్నది. తులాజ్‌పూర్‌ను ఆక్రమించుకొని సాగివచ్చుచున్న సైన్యము జాల్నా రోడ్డుపై పురోగమించు సైన్యము, రెండూ కలసినచో ఔరంగాబాద్ జిల్లా సంస్థానముతో సంబంధము లేకుండా వేరైపోవును. హైదరాబాదు సంస్థానమునకు దక్షిణ సరిహద్దుగా నున్న తుంగభద్రానదిపై వంతెనలను, గడగ్ హాస్పిటల్ రైల్వేను ఆక్రమించుకొనుటతో దక్షిణ ఆగ్నేయరంగములసమస్త స్థావరమార్గము, చెక్కుచెదరకుండా మన సేనలకు దక్కినవి.

రాయల్ ఇండియన్ విమానములు, శత్రుసైనిక స్థావరములపై దెబ్బతీయుచూ రోజంతా వీరవిహారము చేసినవి.

హైదరాబాద్ సంస్థానములో శాంతి పునరుద్ధరణకై ప్రారంభింపబడిన ఉద్యమ కార్యక్రమంలో, తొలిరోజున అన్ని రంగములలో సాధింపబడిన విజయము చాలా సంతృప్తికరముగా నున్నది. ఇంతకాలముగా రజాకార్ల పీడకు గురియగుచున్న సరిహద్దు జిల్లాలలో, మన సైనిక చర్యల కారణంగా భారతీయితం యేమాత్రమూ భగ్నము కాలేదు.

షోలాపూరు నుంచి పురోగమించుచున్న భారతసైనికదళము, అత్యంత తీవ్రమైన శత్రు ప్రతిఘటన నెదుర్కొనవలసి వచ్చినది. లీదర్ జిల్లా పర్వతమయ ప్రదేశము., సికింద్రాబాద్‌కు వాయవ్యంగా ఉన్ని యీ ప్రదేశము, రజాకార్లకు బలీయమైన స్థావరము. అందువల్ల, షోలాపూర్ నుంచి పురోగమించు మన దళము తీవ్ర ప్రతిఘటన నెదుర్కొనవలసి వచ్చుటలో ఆశ్చర్యమేమీ లేదు. రజాకర్ భీభత్సమును నిర్మూలించి, సంస్థానములో శాంతి భద్రతల పునరుద్ధరించుటే భారత ప్రభుత్వ లక్ష్యము. గనుక భారతసేనలు లోపలికి చొచ్చుకొని పోవుచుండగానే వనుకఉన్న విశాలప్రాంతముల నన్నింటిని సంస్థాన భూభాగముతో సంబంధము లేకుండాచేసి తక్షణమే రజాకార్లను తుడిచివేయుచూ ఆ ప్రాంతములో పరిపాలనా యంత్రముల నెలకొల్పి, సేనల పురోగమనము సుగమము చేయబడును.

హైదరాబాగుకు, సెయ్యిల్, ఇర్రెయ్యిలర్ సేనల మొత్తముసంఖ్య యెంతో వివరము తెలియక పోయినప్పటికి, యథాతథపు ఒడంబడికలో ఆనమతించబడిన సంఖ్యకన్న చాలా ఎక్కువగానే ఉండునని, సాయుధమై అన్నిరకముల సైనికుల సంఖ్య 40 వేలుండునని అంచనా వేయబడినది.

హైదరాబాద్ సంస్థానములో అన్ని దిశలనూ పురోగమించుచున్న మన సేనలు సంస్థాన నడిమిభాగమునకు చుట్టూ అప్రతిహతమైన ఉక్కు వలయము పన్నినవి. ఈ వలయము క్రమేణాకుదించబడును. భారతి సేనలు అప్పుడే, సికింద్రాబాద్‌కుపోవు అన్ని రోడ్లమీదుగా 50 మైళ్ల దూరము వరకూ సంస్థాన భూభాగములోనికి వెళ్ళినవి. మన సేనలధాటికి తాళలేక క్రమేణా తిరోగమించుచున్న హైదరాబాద్ సేనలు, చాలా పరిమితమైన భాగమునకు కుదించబడి, నలువైపులనుండి ముట్టడించబడును.

దూరస్థావరములలో వుంచబడి, పెనుకకు తగ్గుచున్న హైదరాబాద్ సేనలలో, అప్పుడే కావలసినంత కలవరము బయలుదేరినట్లు ఇక్కడికి వార్తలువచ్చుచున్నవి.

రాయన్యమున ఔరంగాబాద్ జిల్లాలో పుర్ఘుల్ అనేచోట, భారత యూనియన్ దళమునకు, సంస్థానసేనలకు సంఘర్షణ జరిగెను. శత్రువుకు కొంత నష్టము కలిగించిన తరువాత పర్భణీ జిల్లాలోని కసెరాగోన్, మానిక్ ఘర్‌లను మన గస్తీ దళములు ఆక్రమించినవి. ఇవన్నీ హైదరాబాద్ సరిహద్దునానుకొని సంస్థానములో తట్టున ఉన్న గ్రామములు. ఆగ్నేయరంగమున, నిరిపురంవద్ద భారతి సేనలను, సంస్థాన సేనలను, తీవ్రముగా ప్రతిఘటించినవి. మధిరను భారతిసేనలు సంస్థానమునుండి వేరుచేసినవి. ఇంతవరకూ ఎక్కడో ఒకటిరెండు పోట్లతప్ప సంస్థాన సేనల ప్రతిఘటన లేనట్లే; భారతసేనలు సంస్థాన భూభాగములోనికి విస్తరించుకొని పోవుచుండె వెనుక ప్రాంతములలో శత్రుప్రతిఘటన స్థావరములేమైనా ఉన్నయెడల వాటిని ధైర్యముగా ఎదుర్కొనుట జరుగును.

భారత సైనిక కార్యాలయ ప్రకటన

దక్షిణప్రాంత సైనికప్రధాన కార్యాలయమునుండి, యీ రోజు సాయంత్రం (18 వ తేదీ) 5 గంటలకు యీ దిగువ ప్రకటన వెలువడెను.

"భారతప్రభుత్వ ఆదేశముల ననుసరించి భారత యూనియన్ సేనలు, యీ ఉదయం హైదరాబాద్ సంస్థానములో శాంతిభద్రతల పునరుద్ధరణను లక్ష్యముగాపెట్టుకొని ప్రవేశించినవి. యూనియన్ దళములనేకము, యీ సరికి, హైదరాబాద్ సంస్థాన భూభాగములోనికి చొచ్చుకొనిపోయినవి. ఇంతవరకు అందిన తాజావార్తలనుబట్టి అన్ని జిల్లాలలోనూ సంతృప్తికరమైన పురోగమనమును మనసేనలు సాధించినవి.

ఔరంగాబాద్ జిల్లాలో పుర్ఘుల్ వద్ద భారతసేనలకు సంస్థానసేనలకు సంఘర్షణ జరిగెను. తీవ్రముగా నష్టపడి శత్రువు వెనుతిరుగవలసివచ్చెను. ఔరంగాబాద్ జిల్లాలోని యితర భారతసైనికదళములు, శత్రుప్రతిఘటన లేకుండగనే పురోగమనం సాగించినవి. పర్భణీజిల్లాలో మన గస్తీదళములు కసెరాగోన్ మానిక్ ఘర్ అనే రెండు గ్రామములను ఆక్రమించుకొనినవి. అదిలాబాద్ జిల్లాలో బలార్షావంతెనను, స్వల్ప మాత్ర ప్రతిఘటనానంతరము, శత్రువుకు కొంత నష్టము కల్గించి, మనసేనలు వశపరచుకొన్నవి.

బొనకల్‌నుంచి సైనికచర్యలుసాగించుచున్న మనసేనలు, మధిరను ఆక్రమించినవి. నిరిపురం దగ్గర మనసేనలను ప్రతిఘటించిన సంస్థాన సేనలకు నష్టము కల్గించెనెను.

తెజవాడ సూర్యాపేటరోడ్డు మీదుగా బయలుదేరి భారత సైనికదళము, యే ప్రతిఘటనలేకుండా మునగాల చేరుకొన్నది తుంగభద్రపై మూడురంతెనలు, గడగ్ హాస్పిటల్ రైల్వే యాధీనత్తు మనసేనలు ఆక్రమించినవి. షోలాపూర్ నుంచి బయలుదేరిన దళము నలదుర్గ ఆక్రమణ సందర్భములో శత్రు ప్రతిఘటన నెదుర్కొనెను. బార్సీ, జాంఖెడ్, లల్లో మన సేనలుంచబడెను. అక్కడ కొంతపోరాటము జరుగుచున్నట్లు సమాచారమువచ్చినది. షోలాపూర్ రంగములో మనసేనల పురోగమనంసాగుచునేఉన్నది. మధ్యాహ్నం 1-30 గంటలకు తులాజీపూర్ మనసేనల చేజిక్కెను. రోజంతా మన విమానములు శత్రుసైనిక స్థావరములపై దెబ్బ తీయుచునే ఉన్నవి. అన్నిరంగములలోను మనకునష్టం చాలా స్వల్పం.

ఆరంభంలో సాధించిన విజయమునకు, భారతసేనాని సైనికుల అభినందించెను.

జాల్నాపైకిపురోగమనం

"ఔరంగాబాద్ వైపుకు వడుస్తున్న భారతసైన్యాలు సక్రమముగా ముందుకు సాగిపోతున్నవి. మనసైన్యాలు చారిత్రక ప్రసిద్ధినిగాంచిన ఎల్లోరాగుహలను (సహ్యాద్రిపర్వతాలలోఉన్నవి) దాటి ముందుకు వెళ్లినవి. దౌలతాబూర్ (దేవగిరి) కోటదగ్గర స్వల్పంగా శత్రువులు ప్రతిఘటించారు కాని అది చాలసులువుగా అణిచివేయబడినది. సంస్థాన సైలుమార్గంవెంబడిగా పురోగమిస్తున్న మనసైన్యాలు ఒక ఇంజన్నూ, కొన్ని పెట్టెలనూ పట్టుకున్నారని తెలుస్తున్నది.

లీరార్ పరిసరాలనుండి బయలుదేరిన మరొక భారతీయ సైనికదళం నిజాం సైనికకేంద్రమూ, రైల్వేకూడలిఅయిన జాల్నాను సమీపిస్తున్నవి.

భారతసైన్యాలుసాగిస్తున్న ఈ పోలీసు చర్యల వలన ఇండియన్ యూనియన్‌లోని జిల్లాల పొరబడితంలో కొంచెమైనా మా సరిహద్దుర్పు జరగలేదు. రజాకార్ల దౌర్జన్యాలను నిర్మూలించటానికే ఈచర్యలు ప్రారంభించబడినందున, ఎంతో కాలంనుంచీ ఈ దౌర్జన్యాలకు గురి అవుతున్న ఈ సరిహద్దు ప్రాంతాలలో ఈచర్యలు అవసరమని మాత్రమే భావించబడుతున్నది. అయినప్పటికీ ఎటువంటి అశాంతికాలు సంభవించకుండా ఈప్రాంతాలన్నిటిలోనూ తగిన బందోబస్తు చేయబడుచున్నది.

ముందుగా అనుమతిలేనిదే సభలు, ప్రదర్శనాలు జరపకూడదని నిషేధిస్తూ పూనా డివిజన్ మేజిస్ట్రేటు ఈవేళ ఒక ఉత్తరువును జారీచేసినాడు. అయితే ఈ ఉత్తరువు గణపతి నవరాత్రాల పండగ లో జరిగే ఉత్సవాలకు అన్వయించదు.

ఈవేళ ఇక్కడ శాంతిరక్షణ చట్టకింద 10 మంది ముస్లిం లీగర్లు అరెస్టు చేయబడినారు.

ఆంధ్రముస్లింల కర్తవ్యం

ముస్లిం ఐక్యతాభ్యుదయ సమితి కార

మీరు, మీ ఆశ్రితులు, రేపటి సంకటస్థితి సంఘటనల నుండి సంపూర్ణమైన రక్షణ పొందుటకు మీ ప్రస్తుత రాబడుల నుపయోగించండి. జీవిత భీమాలోని శ్రేష్ఠతకు "ఓరియంటల్" ప్రసిద్ధమైన దగుటచేత, భారతదేశమున అంతటి పెద్ద బలిష్టమైన, జీవితభీమా కంపెనీలో ఒక పట్టా కలిగియుండుటకు మీరు గర్వింతురు.

అమలులోవున్న మొత్తపు భీమాలు రు. 166,09,00,000 పైగా
నిధులు .... రు. 48,66,00,000 పైగా

వ్యక్తుల అవసరముల కనువైన ఆకర్షణీయమగు స్కీములు మీవద్ద గలవు. మీ అవసరములకు తగిన పట్టాను గురించి మేము సలహా యివ్వగలము.

వివరముల కొరకు వ్రాయండి: బ్రాంచి సెక్రటరి,

ఓ రి య ం ట ల్

గవర్నమెంట్ సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం., లి.

(1874 లో ఇండియాలో స్థాపితము.)

"ఓరియంటల్ బిల్డింగ్సు," ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.
లేదా బ్రాంచి సెక్రటరి, మెయిన్ రోడ్, విశాఖపట్టణము.
ఇండియా అంతటా ఏజంట్లుగలరు: హెడ్ ఆఫీసు: బొంబాయి.



అధిక వెలగల యంత్రముల విలువను రక్షించుట...

అన్ని యంత్రములు— మోటారు బండు మొదలు పెద్ద పరిశ్రమల యంత్రముల వరకు జాగ్రత్త పరిచిన కొలదీ చేత రాబడి అధికమగునని తాజా రుజువులు ప్రకటిస్తున్నవి. చెడిపోతే తప్పక మరమ్మత్తు అధిక వ్యయమగు, ఆలస్యమ్ అంతవరకే పని చేయుట కొరకు, యంత్రములలో కదలుచున్న భాగముల రాపిడి తప్పక అట్టిది కూడదే కాదు మరి మరి మోటుకు ఆయిలింగ్ అవసరమగు పెపరే కాగుచుకొని తగిన అవస్థగల పరిశ్రమల నిపుణులు ఇచ్చిన సలహాలు వ్యవస్థలను రాబడి అనారోగ్యపడిపోకుండ చాలామంది హైగ్రేడ్ కలవారు, పారిశ్రామికులు లూబ్రికేషన్ లో 82 సంవత్సరములుగా అగ్రగణ్యులని కేవలం స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ వారిచే సప్లయి చేయబడిన లూబ్రికెంట్లను వాడవారంభించుటవ ఇదియే కారణము.

మీ యంత్రములకు స్టాండర్డ్ వాక్యూడ్ ఆయిల్ కంపెనీ వారిచే సప్లయి చేయబడు ప్రపంచ విఖ్యాతి గాంచిన లూబ్రికెంట్లతో జాగరూకతను కలిగి ఉండండి. మీ కేసు పారిశ్రామిక ప్రోగ్రామ్ లో పెట్టబడి వేయు

మోబిలాయిల్ - మోటారు కార్లు కలవారికి.

గార్గాయిల్ లూబ్రికెంట్సు పరిశ్రమలకు.

REPAIR BILL

ఖరీదు కోట్లకొలది రూపాయలు పెట్టి ప్రతి కలము కాలాలంటే ఇచ్చి రక్షణ అవసరము

GARGOYLE Lubricants గార్గాయిల్ లూబ్రికెంట్సు

పరిశ్రమలకు 4 విధములుగా సమగ్రము చేయును.
1 చక్కటి పని తీరుతుంది.
2 ఉత్పత్తి ఎక్కువగా వస్తుంది.
3 పనిలోగా ఖర్చు తగ్గించును.
4 బాగా ఎక్కువ ఖర్చులను తగ్గించును

Mobiloil

ప్రపంచమంతటిలోను, అత్యధిక అమ్మకములు మోబిలు ఆయిల్

స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(ఇండియన్ కార్పొరేట్ పరిమితము.)
బొంబాయి - కలకత్తా - మద్రాసు - కరాచీ - రంగూన్

82 సంవత్సరములుగా లూబ్రికేషన్ లో అగ్రగణ్యులు

పూవు మీ అదృష్టము చెప్పగలదు.

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ నీనరియైన భర్త గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పువ్వును పేరున్నూ నీవు వ్రాయు తేదీవేళ వివరమున్నూ నీ పరిచయాన్ని వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితమూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయముకలుగును, నీ ఉద్యోగమువిషయములో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, వరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ధ్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి. పోస్టేజి ప్రత్యేకము). తుష్టిప్రతాపము లేదైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుచేయుచునుగను. వివరములు మా పూవీపైని పంపవలదును. మేము పంపిన తోగట్టా నీకు తృప్తిగానుండనిచో డబ్బు వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. Royal Astrologer, Bengal Mesmerism House. (A.P.M) HOSHIARPUR.

భాషారాష్ట్ర పరిశీలక సంఘం

చెన్నపట్నంలో విచారణ ముగింపు

చెన్నపట్నం, సెప్టెంబరు 13: భాషారాష్ట్ర పరిశీలక సంఘము చెన్నపట్నంలో రాజకీయ వాదుల విచారణను నేడు సాయంకాలముతో ముగించుకొన్నది. ఆక్టోబరు మాసాంతమునకు వారి నివేదిక సిద్ధము కాగలదని తెలియుచున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఉత్తర పరిహార్యమును గురించియూ, చెన్నపట్నమును గురించియూ, ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక సంపద గురించియూ తిరిగి నేడు మధ్యాహ్నం సంఘ సమక్షమున నివేదించిరి.

తమిళ అరసుక జగం తరఫున శ్రీ ఎం. పి. శివజ్ఞాన గ్రామణిగారు నివేదిక నొసంగుచూ, కన్యాకుమారి మొదలుతిరుపతి-రక్షణ ఒక ప్రత్యేక తమిళరాజ్యమును స్వయం నిర్ణయ సూత్రముల ఆధారముపై నిర్మించవలెనని తెలియచేసిరి. దేశరక్షణ, రవాణా, విదేశశాఖలను మాత్రం కేంద్ర ప్రభుత్వం నిర్వహించుచూ మిగతాశాఖల నన్నిటినీ తమిళ ప్రభుత్వ అధీనంలో ఉంచవలెనని వారు చెప్పిరి. తిరుపతి వరకూ గల ప్రదేశ మంతయూ ఒకప్పుడు [1911కు పూర్వము, ఉత్తరార్కాడు జిల్లాలో చేరియుండెడిదనియు, అది న్యాయతః తమిళదేశమునకే చెందవలెననియు వారు చెప్పిరి.

శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వెంటనే జరుగవలెననియూ, చెన్నపట్నమును ఆంధ్రరాష్ట్రములో చేర్చనిపక్షమున సంయుక్త పరిపాలనలో నుంచవలెననియూ తెలిపిరి.

శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారు [చెన్నపట్నంలోని వర్తక ప్రముఖులు, కాంగ్రెసువారు, ఆంధ్రులు] భాషారాష్ట్ర విభజనను వాయిదా వేయవలెనని సూచించిరి. చెన్నపట్నము విషయమై సంఘసభ్యులు వారిని ప్రశ్నించగా, దానిని రాయలసీమనుంచి గాని చెంగల్పట్టు మొదలగు ప్రాంతముల నుంచిగాని విడదీయరాదనివారు చెప్పినట్లు తెలియుచున్నది.

సర్ పి. టి. రాజన్‌గారు (దాక్షిణాత్య ఆంధ్రులు) ఎప్పటికైననూ మాతృభాషలో పరిపాలనా నిర్వహణ నిమిత్తం భాషాప్రయుక్తముగా రాష్ట్రములను విభజించుట అవసరమేనయినా, కాని ప్రస్తుత పరిస్థితులు క్లిష్టముగా నున్నవనీ, అనుకూలముగాలేవనీ తోచినచో రాష్ట్ర విభజనను వాయిదా వేయుటకు తమకేమీ అభ్యంతరం కనిపించదనియూ చెప్పిరి.

శ్రీ టి. కె. టి. యన్. తాతాచారిగారు (రాయలసీమవాసి) తక్షణ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు తాము సుముఖులేనని తెలిపిరి. కాని శ్రీబాగ్ ఒడంబడికను అమలుజరుపగలరని వర్కారు ఆంగ్లులు వాగ్దానమివ్వవలసిన అవసరమున్నదని రి. ప్రస్తుత రాష్ట్ర నిర్మాణావకాశము పోగొట్టుకొనుట తమ కిష్టములేదని వారు తెలిపిరి.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సమర్పించిన నివేదిక విపులముగా వేరే ప్రచురించబడును. ఆర్థిక సమస్యను గురించి శ్రీ విశ్వనాథంగారి విచారణ ఇంకా పూర్తి కాలేదు, పరిశీలక సంఘమువారు దక్షిణాది కార్యక్రమం ముగించుకొని తిరిగి చెన్నపట్నం వచ్చునప్పుడు, అనగా సెప్టెంబరు 25 వ తేదీ ప్రాంతమున తిరిగి వారి విచారణ జరుగును

ఇప్పటికి పరిశీలక సంఘమువారు విశాఖపట్నములోను, చెన్నపట్నములోనూ మొత్తం 68 మంది సాక్షుల నివేదికలు వినిరి. పరిశీలక సంఘం 15 వ తేదీ బుధవారమునాడు మంగళూరు వెళ్లెదరు.

సాంబమూర్తిగారి సాక్ష్యం

శ్రీ బులుసు సాంబమూర్తిగారి నేడు దయం భాషారాష్ట్ర విచారణ సంఘమువారు సుమారు మూడు గంటలసేపు విచారించిరి. ఆంధ్ర రాష్ట్రం ఎప్పుడో ఏర్పాటు చేయలసింది. యింకను ఆలస్యం చేయుట భావ్యంకాదని, వెంటనే స్థాపించాలని సాంబమూర్తిగారు పట్టుబట్టి చెప్పిరి. మాప్రభుత్వములో పరిపాలనా వ్యవహారాలన్ని జరుగుట చాల అవసరమని, మదరాసు ప్రభుత్వం సమర్థవంతగా నున్నంతకాలం ఆంధ్రభాగాల అభివృద్ధికి ప్రాజక్టులు మున్నగునవి చూడలేదని, చెప్పిరి. ఏకారణం వల్లనేనా ఆంధ్రరాష్ట్రం యివ్వకపోతే ఏంజరుగునని రామకృష్ణగారు గారి కడిగే పరికి, కాంగ్రెసు పెద్దలు యిదివరకల్లా వాగ్దానం చేసి తీరా సమయం వచ్చే సరికి మోసం చేసినది ప్రజలు తీవ్రమయిన అశాభంగం చెంది ఏం చేస్తారో ఏం చెప్పగలమనిరి.

మదరాసు నగరం పూర్తిగ ఆంధ్రుల స్వంతం భాగ్యం, యిస్తే అలాగంటే అవసరమైన ఆంధ్రులకు చెరిసగంగా పాలనలు రాజాస్థానము ప్రకారం విభజించాలని, లేకుంటే ప్రత్యేకరాష్ట్రంగా మంచాలని మూడు ప్రత్యామ్నాయ సూచనలు చేసిరి. నగరాన్ని జనసంఖ్య బట్టి నిర్ణయించకూడదని. దక్షిణాన నీలం హోసూరు వరకు 60లక్షలాంధ్రులున్నారనియు, వారికి భాషాలు ప్రీమువు, పర్కారులకు మధ్యగ నున్న మదరాసు ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యపట్నంగా నుండ తగియున్నదనిరి. మదరాసునగరం ఆంధ్రులదో అరవలదో శాస్త్రీయ సమ ఎన్నికలవల్ల తేలగలదని రామలింగచెట్టిగారు సూచింపగ, కాంగ్రెసువారు బహిష్కరించిన ఎన్నికలు ఆ విషయాన్ని రుజువుచేయలేవని సాంబమూర్తిగారనిరి.

రా. చెట్టి—మదరాసు నగరానికి ఆంధ్రులు 1935 నుండేకాని, అంతకు పూర్వం హక్కు ప్రకటించలేదుకదా, కారణమేమి?

సాంబమూర్తి—అది సరికాదు. 1926 లోనే ఫొజగలంగాజు ప్రధానిగా నున్న ప్పుడు నగరం చెరిసగం చేయాలన్నప్పుడే నగరంపై హక్కు ప్రకటించారు. 1917 లో కాంగ్రెసు జరిగినపుడు మిగిలిన 80 వేలలో భాగంకోరి చెరిసగం పంచినపుడే మా హక్కు ప్రకటించితిమి. ఆ విషయం మీకు తెలియదేమో?

కుట్టి కృష్ణమీననుగారు ప్రత్యేక కేరళరాష్ట్రం కోరుచు విన్నపం దాఖలు చేసిరి.

గౌ॥ మాధవమీనన్‌గారి పతి, డా॥ శి. కృష్ణమీనశెగారుమ, పరిస్థితు లనుకూలంగా లేకుంటే భాషారాష్ట్ర విభజన ఆలశింపవచ్చునుగాని, ఆంధ్రరాష్ట్రం యిస్తే మాత్రం కేరళరాష్ట్రం వెంటనే స్థాపించాలని, మదరాసు అరవల కిచ్చివేయాలని సూచించిరి.

తిరుపతి పట్టణకాంగ్రెస్ తీర్మానం

తిరుపతి, సెప్టెంబరు 11: ఆంధ్రరాష్ట్రమును వెంటనే నిర్మించవలసిందని, యీ పట్టణకాంగ్రెస్ సభ్యులు సంఘ అధ్యక్షులు శ్రీ గురువారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై ఒక తీర్మానంచేసిరి. ఆంధ్రరాష్ట్రమునకు చెన్నగరం ముఖ్యపట్నం కావలెనని సమావేశం అభిప్రాయపడుచున్నది. ఏర్పడిబోవు ఆంధ్రరాష్ట్రములో రాయలసీమకూడ చేరవలెనన్న యిది ఒక్క చేయూర్గనుకూడ్యా సభ్యుల అభిప్రాయపడుచున్నది. నూర్యారుచేట చెన్నపట్నంల మధ్య తమిళులు అధిక సంఖ్యాకులుగానున్న గ్రామాలేమైనా, ఉండిన యెడల జనాభా పకటాలన ఆ సమస్యను పరిష్కరించవచ్చును. శ్రీబాగ్ ఒడంబడికనమోదించి రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి దాదాపు 10 సం॥ లపాటు రాయలసీమలో న్యాయాయక, పారిశ్రామిక మొదలైన అభివృద్ధికరమనుల చేయుటకు రాయలసీమ అభివృద్ధి సంఘమును ఏర్పాటుచేయవలెను. శాసనసభలోను, మంత్రివర్గంలోను ప్రాతినిధ్య విషయంలో ప్రతిజిల్లాను ఒక యూనిట్‌గా పరిగణించి, 10 సం॥ లవరకు వైటేజి (అధిక ప్రాతినిధ్యము) యివ్వవచ్చును. చిత్తూరుజిల్లా ఆంధ్రదేశంలో ఒక భాగంగా నుండవలెను. అభివృద్ధికరపనుల విషయంలో చిత్తూరుజిల్లాను విస్మరించరాదు. అనంతపురములోనే ఆర్టు, ఇంజనీరింగు కళాశాలలను ఏర్పాటు చేయవలెనన్న ఉద్దేశ్యమును విడనాడవలెను. విశ్వవిద్యాలయమును తిరుపతిలోనే ఏర్పాటు చేయవలెను. పై అంశములు రాయలసీమలోనివారందరికీ తృప్తిని కలిగించగలవు. అని తీర్మానించిరి. సమావేశంలో ఎం. అనంతశయన అయ్యంగార్ ప్రసంగించిరి. (స్వ. వి)

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

కర్నూలు, సెప్టెంబరు 12. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం గతంత్రి శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై, భాషారాష్ట్ర విచారణ సంఘమువారికి రాయలసీమ శాసనసభ్యులు సమర్పించిన నివేదికలోని తీర్మానాలకు బలపర్చుచు తీర్మానము చేసిరి.

సంగ్రహ వార్తలు

నిడదవోలు శివారు ద్రోణంరాజు ముప్పవరం గ్రామంలో నిడదవోలు పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరు పోలీసు సిబ్బంది సహాయంతో జూదమాడుచున్న 16 మందిని అరెస్టుచేసిరి. వారినుండి రు 33 లు పట్టుకోబడెను.

గురజాల మండలం యీ నెల 6 న బెల్లంకొండ శివరామయ్యగారి అధ్యక్షతను సమావేశమై పాకిస్తాన్ ప్రభుత్వ విధానమును ఖండించుచును, ఇండియా ప్రభుత్వంలో విశ్వాసంతెలియజేయుచు తీర్మానించిరి.

ధీమతరం తాలూకా విప్పాకోటేశు గ్రామ కాంగ్రెస్ సంఘ అధ్యక్షుపదవికి పెండు వెంకట్రాజుగారు రాజీనామా నిచ్చినట్లు తెలియజేసిరి.

సంపాదకలేఖలు

శ్రీబాగ్ ఒడంబడిక

ఆర్యా,

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు శ్రీబాగ్ ఒడంబడికను విమర్శించి రాయలసీమమీద దోషము ఆపాదించినారు. సమగ్ర ఆంధ్ర రాష్ట్ర సమస్థాపనకై కృషిచేయుచున్న ఈ తరుణంలో విశ్వనాథంగారివంటి కాంగ్రెసు ప్రముఖులు రాయలసీమ వారిని గురించి ఈ మాదిరిగా ప్రకటించుట, చాల శోచనీయము. శ్రీబాగ్ పుట్టుపూర్వోత్తరాలు అందులోని క్లాజులు స్పష్టంగా తెలుసుకొంటే రాయలసీమవారు గాని, కోస్తాజిల్లాలవారు గాని దానిని విమర్శించరు. శ్రీబాగ్ ఒడంబడిక కోస్తాజిల్లాల వారికిన్నీ (బరంపురం లగాయతు మదరాసు వరకు ఉన్నవారికి) రాయలసీమ వారికి 16-11-1937 లో జరిగినది. ఈ ఒడంబడిక మీద కోటిరెడ్డి, కట్టూరి సుబ్బారావు, యల్. సుబ్బరామిరెడ్డి, డాక్టరు పట్టాభి, కొండా వెంకటప్పయ్య, పప్పూరి రామాచారి, వెంకటప్పనాయుడు, హెచ్. సీతారామరెడ్డి గారలు సంతకము చేసినారు. ఈ ఒడంబడికను రాష్ట్రకాంగ్రెసున్నూ, ఆంధ్ర మహాసభ ఆమోదించినవి. విశ్వనాథంగారు అసలు ఒడంబడిక మీద వ్యవహారం జరగటం అనుచితమన్నారు. ఇంతవరకు 5 సార్లు శాసనసభలో ఆంధ్ర రాష్ట్ర తీర్మానమువచ్చినా ఆంధ్రరాష్ట్రమును వద్దని ఏ రాయలసీమవాసి అనలేదన్నారు. రాయలసీమలో కొందరు రాష్ట్రమును వద్దంటున్నారంటే కారణము కోస్తాజిల్లా నాయకుల వైఖరే. శ్రీబాగ్ ఒడంబడిక 1937 లో చేసుకొని నేడు పాటించము అని చెప్పుటవల్ల అంటున్నారేగాని పాటిస్తామని కోస్తాజిల్లాల వారందరూ అంటే వారికి భీతి ఉండదు. కాంగ్రెసు వారే, రాష్ట్రకాంగ్రెసు లోగడే అంగీకరింపబడినా ఇంతవరకు మానం వహించి ఈ నాడు విశ్వనాథంగారు దాన్ని ఆక్షేపించినను అని చెప్పుటలో ఆంతర్యమేమిటో బోధపడుటలేదు. విశ్వవిద్యాలయం లో ఎంగుకు చేరలేదన్నారు, శ్రీబాగ్ ఒడంబడిక మొదటి అంశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం అజమాయిషీ క్రింద విశాఖపట్టణము, అనంతపురములలో రెండు కేంద్రాలు ఏర్పర్చాలని వున్నది. 47లో ప్రభుత్వముచే నియమింపబడిన కమిటీ ఈ విషయములో పాటు ఇంకాకొన్ని సూచించినదని వారే ఒప్పుకున్నారుగదా. ఆసూచనలు ఇంతవరకు అమలు జరుగనప్పుడు "ఇకా మీరు చేరలేదని అడుగుటలో సబబే మైనాయన్నదాన్లో ఆ పిమ్మట ప్రాజెక్టుల గూర్చి తుంగభద్ర, కృష్ణా, పెన్నారు ప్రాజెక్టులకే ప్రాధాన్యమివ్వాలనదని ఒడంబడికలో ఉన్నదనియూ, 1937లో రామపాదసాగర్ గురించి తెలియదనిన్నీ, దీన్ని పట్టుబట్ట అసమంజసమని రాయలసీమవారిని విమర్శించినారు.

శ్రీబాగ్ ఒడంబడికలో తుంగభద్ర, కృష్ణా, పెన్నారు నదులనీటిని వెల్లూరు, రాయలసీమ అభివృద్ధికై 10సం॥ లాలు గాని అంతకు మించిగాని ప్రాజెక్టులద్వారకు ఉపయోగించవలెనని వున్నది. రాయలసీమ, వెల్లూరు అభివృద్ధికై ప్రాధాన్యము ఇవ్వమని ఆ మూడునదుల నీటిని ఉపయోగించి ప్రాజెక్టులు నిర్మించాలని గలదు. గోదావరి నదిని గురించి దేలేపట్టను ఈనాడు ఎంతగొప్పదైనా ఆ ఒడంబడిక ప్రకారము ఆ నదుల నీటినే, ముఖ్యంగా వారికి ఎక్కువగా ఉపయోగపడునవే, ముందుగా ప్రయత్నించవలెను. రాయలసీమ 10సం॥ రాలయ్యేసరకు అభివృద్ధి దాయక మనుకట్లుగా చూడవలసిన బాధ్యత మనపై వున్నది. ఒడంబడికలోని 35వ విషయము శాసన సభ్యుల ఎన్నికగురించి ఆ పిమ్మట తెలియజేసారు. రెండు శాసనసభలుంటే వీలుండునేమోనని, కావాలని నిర్బంధిస్తే 5 సం॥ రాలవరకు జిల్లాలవారి నిష్పత్తి ఉండవచ్చునన్నారు. 5 సం॥ రాలకు వీలుకలుగదు? ఆ నాడు రెండు శాసనసభలైతేనే ఒడంబడికను పాటించెదమని మనము చెప్పలేదు. ఒడంబడికలో లేని విషయాలు అనగా హైకోర్టు, రాజధాని విషయాల గురించి తుదుకు అభ్యంతరము లేవన్నారు. అందుకు సంతసమే.

ఈ నాడు ఒడంబడిక కొన్నాళ్లకు నిష్ఫలము కావచ్చును గాన ఒడంబడికలు అసలే వద్దన్నారు. ఆ ఒడంబడికలోనే ఆఖరులో ఈ ఒడంబడికను ఉభయులు సమ్మతిమీద మార్చుకోవచ్చునని వ్రాయబడియున్నది. పంతులుగారికి ఒకటి మనవి చేస్తాను. కాంగ్రెసు ఒకప్పుడు యెందుకు అంగీకరించాలి? దాన్ని నిరాకరిస్తున్నామని చేటి రాష్ట్రకాంగ్రెసు ఈనాటి వరకు తీర్మానించిందా? అధికార పూర్వకముగా తీర్మానించవప్పుడు కాంగ్రెసులో బాధ్యతగల వ్యక్తులు, శాసనసభలో జిల్లావారిగా స్థానాలకు యెందుకు అంగీకరించుటలేదు? లోగడ చేసుకొన్న ఒడంబడికకే ఖోసిరాజంటూంటే వారికి అసమానాలకు అవకాశాలు ఉండుటలో ఆశ్చర్యములేదు. అందువల్ల పంతులుగారు, రంగాగారు తమ పంథాను మార్చుకొని రాయలసీమవారి తోడ్పాటు తీసికొని సమగ్ర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తోడ్పడవలసిందని విన్నవించుచున్నాను.

ముక్తేవి శ్రీరంగాచార్యులు,
తెనాలి.

Healthy Teeth . . . and a grand smile

ఆ చిరునవ్వును విఱపవద్దు. ఉదయము సాయంత్రము 'కైమెనిన్' పుక్కిలించినట్లయితే నోటి దుర్వాసన మటుమాయమగును. కైమెనిన్ నీ పండ్లను శుభ్రముగా వుంచడమే కాకుండ, అది నీ చిగుళ్లను. దంతవ్యాధి మొదలైన వాటి నుండి కాపాడును. దంతములు, చిగుళ్లలోని అదిడిటీమీద గూడ పనిచేయును.

For Oral Thymocin Wash

టి. ఎం. తాకూర్ & కంపెనీ,
43, చర్చిగేట్ స్ట్రీట్, బొంబాయి.

ఈ రివాల్వర్లు 9" పొడవు 15 పౌన్సుల తూకము. అమెరికన్ తయారీలతో సరితూగగలవు. 4½" బోరువి. 6 గుండ్ల ఆటోమేటిక్ రివాల్వింగ్ దిమ్కు దాని భయంకరమైన ధ్వని. రవ్వలు. బందిపోటు దొంగలను, అడవి మృగాలను చెదరగొట్టును. ఆత్మరక్షణకు మంచి ఆయుధం.

ధర నెం. 777 నెం. 888 నెం. 999
(కొత్తరకం) (స్పెషల్‌తయారీ)
రు. 7/- రు. 8/- రు. 9/-
ప్రతీది గుండ్లతోగూడా.

అదనపు గుండ్లు 4 డజన్లు రు. 6/- రివాల్వర్ లెదర్ హోల్డు 1-కి రు. 5/- రివాల్వర్ ఆయిల్ బుడ్డి 1-కి రు. 1/-
(ప్రతీదానికి ప్యాకింగు, పోస్టేజి అదనము)

A. C. CORPORATION, SOUTERGANJ, CAWNPORE

యు.ఎస్ ఎ. ఫౌంటెన్ కలం ఉచితం
అందమైన చేతిగడియారము రు. 20-8-0.

పెద్దతరగతి స్విస్‌లివర్ మెకానిజము
5 ఏండ్లు గ్యారంటీ

4 రాళ్లు 'ప్లాట్' ఆకారము	రు 20-8-0
15రాళ్లు, చిన్నమైజు 'ప్లాట్'	రు 25/-
15లేక 7 రాళ్ళు రోల్డుగోల్డు	రు 50/-
5 రాళ్ళు సైయన్‌టెస్టీల్	రు 38/8
5 రాళ్లు రోల్డుగోల్డు	రు 65/-

పైగడియారములలో నేదైనను సెంటర్ సెకండ్-రేడియం కలిగియున్నయెడల రు 5/ అదనము.

కొమ్ములోవలె రెక్టాంగులర్ కర్వుగలది. 5 రాళ్ళు క్రోమియం కేసు. రు 35/- రోల్డుగోల్డు రు 45/- 7 రాళ్ళు క్రోమ్ రు 45/- రోల్డుగోల్డు రు 60/- 15 రాళ్ళు రోల్డుగోల్డు రు 90/-
అలంకారమైనసీసులు రు 18/- మేలిరకము రు22/-
పెద్దరకము రు 25/- బిగ్‌బెన్ రు 52/-
స్టాంపెన్ కలములు రు 3-8-0 మీడియం రు 4-8-0 మంచిరకము రు 8-8-0 తపాలాకర్చు అదనము. 3 పెన్నులు లేక 3 వాచీలు ఒకసారిగా కొనువారికి రు 8-8-0 విలువగల ఒక స్టాంపెన్ కలము ఉచితము.

PIONEER WATCH Co P.B. 11438 Calcutta
Show Room 318-A. Chittaranjan Avenue.

మద్రాసు స్టాకిస్టులు:
జె. ఎం. షేక్. 2/3, బండర్‌రోడ్. మద్రాసు.

500 పౌనుల బహుమతి

పార్కర్ అండ్ డేవిస్ వారిచే తయారుచేయబడిన "ఓటోజన్" (వనౌషధి) సేవించిన మొదటి 24 గంటలలోనే జీవశక్తి, బలము అభివృద్ధిగాంచును. పురుషులైనా స్త్రీలైనా వారి నిజమైన వయసుకన్న 15,20 ఏండ్లు పడుచుగ కనిపింతురు. బలహీనత, జ్ఞాపకశక్తి లేకుండుట, శరీరబలహీనత, రక్తమాలిన్యము, చర్మరోగము, విచారము, నిద్రపట్టకుండుట, తలతిరుగుట, శారీరక, మానసికబలిక మొదలైనవాటికి చక్కగ పనిచేయును. 2 మొదలు 4 అంగుళముల ఎత్తు పెరుగుదురు. తూకము 5 మొదలు 10 పౌనులవరకు పెంచును చెక్కిళ్లు కాంతిమంతమగును. మీ ఆకారము 100% బాగుపడును. చిన్నవాడు యౌవనంలో వలె మీ ముఖమండలము కాంతిమంతమై సంపూర్ణతనొందును. "ఓటోజన్" మీకండ్లకు తేజస్సునిచ్చి దృష్టినభివృద్ధిచేయును మీ చెక్కిళ్లకు, పెదవులకు గులాబిరంగు మొసగును. తెలుపెక్కిన వెంట్రుకలు జీవితపర్యంతము శాశ్వతముగ నల్లబడును. జుట్టు రాలుట, నెరయుట, బట్టతల మొదలైనవాటికి ఓటోజన్ సిఫార్సు చేయబడినది. నూరేండ్ల వయసుమించిన ఒక రోగిష్టి పురుషునకు ప్రొఫెసర్ ఎ. పి. పార్కర్ చే "ఓటోజన్" వాడబడినది. ఒక పెల్లాగ్రు ఈ అద్భుత ఔషధమును క్రమముతప్పకుండా సేవించినమీదట 100 ఏండ్ల వయసుగల వృద్ధు ముప్పదియేండ్ల యువకునివలె ఆరోగ్యవంతుడైనాడు. నటీనటులు యీ మందును సేవించి పెద్దయసులో గూడ యౌవనోత్సాహముతో సమ్మోహనకరంగా రంగస్థలాలమీద నటిస్తున్నారు. స్త్రీలు యౌవనదశలో "ఓటోజన్" సేవించిన, జీవితాంతమువరకు వారికి యౌవనశోభ చెడదు. నిరంతరము బాలికల లావణ్యమును కలిగియుందురు. పురుషులకువారి యౌవనములో "ఓటోజన్" సేవన, అకాలవృద్ధాప్యము రాకుండ నిలుపును. కారణవల్లని జుట్టు నిచ్చును, వికసితముఖమును, సంపూర్ణారోగ్యమును కలిగియుందురు. తమ వయసుకన్న అనేకయేండ్లు పడుచుగ కన్పింతురు. ఇది ఇరువదియవ శతాబ్దపుపరిశోధన. ప్రపంచపు అద్భుతాల్లో ఎనిమిదవది. స్త్రీలు "ఓటోజన్" సేవించినమీదట గులాబిమొగ్గలవంటి సౌందర్యమును, మోహనకరమైన యౌవనమును పొందుదురు. "ఓటోజన్" సేవించ ప్రారంభించిన స్త్రీ పురుషులకు తేజోవంతమైన అదృష్టపురోజులు భవిష్యత్తులో గలవు. వెంటనే "ఓటోజన్" సేవించుటకు ప్రారంభించి నూరేండ్లవరకు యౌవనారోగ్యభాగ్యముల ననుభవింపుడు. వైద్యశాస్త్ర చరిత్రలో కని విని యెరుగని అద్భుత పరిశోధన. వెంటనే "ఓటోజన్" తీసుకొనుటకు ప్రారంభించి ఫలితముల గమనింపుడు. మీరు పరీక్షించి చూచుటకు ముందు మీ తూకమును, అద్దములో రూపము నొకసారి చూచుకొనుడు. తర్వాత "ఓటోజన్" గుణములను మీరే పరీక్షిస్తారు.

ఇండియాలో "ఓటోజన్" వ్యాప్తిపరచుటకు, కొలదికాలము వరకు, దైవక్షమతో పెట్టె 1-కి వెల రు 5/- మాత్రమే. కొలదికాలము తర్వాత అసలు వెల రు 30/- ఛార్జిచేయబడును. ప్రస్తుత పరిస్థితుల మూలమున కొలది స్టాకు మాత్రమే గలదు. కనుక రేపటికి ఆలస్యము కావచ్చును. వేగే ఆర్డరు చేయండి. గ్యారంటీ: మా అత్యద్భుతమైన నూతనప్రక్రియ నిష్ఫలమైనదని ఋజువుచేయు ఏ శాస్త్రజ్ఞునికైనా, వైద్యునికైనా లేదా ఏ మనిషికైనా 500 పౌనులు రొక్కపూర్వకముగా బహుమతి ఈయబడును. గమనింపు: ఇతర రెజువినేటర్ల వలె గాక "ఓటోజన్" జాని కడే సాటి. శీతల, సమశీతల వాతావరణములలో వలె ఉష్ణప్రదేశపు తేమవిషాదులలో గూడ సమానముగా మంచి ఫలితముల నొసంగును. ఉడుకులెత్తే వేడి తీక్ష్ణపు ఎండలలో మీరు అతిగా నీరసపడినపుడు "ఓటోజన్" మంచి బలప్రదాతగా పనిచేయును.

లాహోరునుండి మా బ్రాంచిని ఎత్తివేసితిమి. 1947-వ సం॥ ఆగస్టు 15-వ తేదీనుండి మా ఆఫీసును ఇంగ్లండునుండి ఇండియాకు మార్చితిమి. ప్రఖ్యాత కెమిస్టులచేత ధ్రువీకరణను, లేదా పరీక్షకు దినపత్రికల వివరాలను లగ్గించుము.

"ఓటోజన్ లాబొరేటరీస్" ప్రొప్రయిటర్సు, పార్కర్ & డేవిస్. పోస్టుబాక్సు నెం. 447, బొంబాయి.

"సంస్థాన శాంతిరక్షణకు అవసరమైన చర్యలన్నీ జరిపి తీరెదము"

నైజాంకు భారతప్రభుత్వ హెచ్చరిక: ఉభయప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు

ఢిల్లీ, సెప్టెంబరు 12: సికింద్రాబాదుకు భారతప్రభుత్వసైన్యములను రానిచ్చుటకును, రజాకార్లను రద్దుచేయుటకును హైదరాబాదు ప్రభుత్వము నిరాకరించినందువల్ల సంస్థానంలో శాంతిభద్రతలను నెలకొల్పుటకై తమకు అవసరమనితోచిన చర్యలను జరుపుటకు తాము స్వతంత్రులమని భావించుచున్నామని ఇండియాప్రభుత్వము నిన్న నైజాము ప్రభుత్వమునకు ఆఖరుసారిగ తెలియజేసెను.

సెప్టెంబరు 7 తేదీ 11 తేదీలమధ్య ఉభయప్రభుత్వములకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను నేడు ఇండియా గవర్నమెంటువారు పత్రికలలో ప్రకటించుటకై విడుదలచేసిరి.

నైజాం సరిహద్దులలో ఇండియాప్రభుత్వప్రాంతములనుండి దాడులు జరుగుచుండినందువల్లనే నైజాము ప్రజలలో భీతిపుట్టి దానివలితముగా రజాకార్ల ఉద్యమము ఉద్భవించినదని నైజాముప్రభుత్వం సమాధానమిచ్చినది.

ఉత్తరప్రత్యుత్తరములు

7-9-48 తే నైజాం ప్రభుత్వ ప్రధాని యగు లాయికాలీగారికి ఇండియా ప్రభుత్వ సంస్థాన వ్యవహార కార్యదర్శి వి. పి. మీనను యీక్రింది లేఖ నుత్రాసెను:

ప్రియమైన లాయికాలీగారికి:—

హైదరాబాదు సంస్థానములో రజాకార్లున్ను వారికి మద్దతుగా ఉంటున్న అధికారులు అనధికారులున్ను చేయుచున్న కార్యములగూర్చి అనేకపర్యాయములు ఇండియా గవర్నమెంటు అప్పుడప్పుడు తెలియజేయుచుండెను. భారత ప్రభుత్వ ప్రాంతంలోనికి దండెత్తివచ్చుటయును, నైజాము సంస్థానంలోనే ఉన్నటువంటి మహమ్మదీయేతరులను, తమకు ప్రతికూలురైన వారిని హింసించుటయును, రైళ్లను ఆపివేసి ప్రయాణీకులపై దౌర్జన్యములుచేయుటయును సరకులను లూటీచేయుటయును నిత్యకృత్యములైనవి. హత్యలు, మానభంగములు గృహదహనములు, దోపిడీలు యీ ఘోరకృత్యములలో పరిపాటియైనవి. ఇట్టి దౌర్జన్యములమూలంగా సంస్థానములో అరాజకం ప్రబలినది. అందువల్ల ఇండియా ప్రభుత్వ ప్రాంతములకు కూడా ఉపద్రవ మేర్పడుచున్నది. రజాకార్ల చర్యలవల్ల భారతదేశంలోని చిన్న మతసంఘముల మధ్య శాంతిసౌఖ్యతల కుపద్రవము కలుగుచున్నది. ప్రస్తుత పరిస్థితిని చూడగా, హైదరాబాద్ ప్రభుత్వం యీదౌర్జన్యములను యీఅరాజకములను అణచివేయుటకు సంకల్పించుట లేదనియు, అందుకు సమర్థతకూడా లేదనియు విదితమగుచున్నది.

రజాకార్ల సంఘమును వారి దౌర్జన్యములను ఘాతుకచర్యలను అంతరింపజేయుటకు వెంటనే చర్య జరపవలసినంత తీవ్రముగా పరిస్థితులు విషమించినవి. సంస్థానములో శాంతిని నెలకొల్పు నిమిత్తమై భారతసేనలను సికింద్రాబాదు లష్కరులోనికి తిరిగి చేర్చి యుంచవలసియున్నదని, ఇండియా గవర్నరు జనరలు ఆగస్టు 31 తేదీని నైజాము కొక ఉత్తరమును వ్రాసెను. సంస్థానములోని పరిస్థితులు సర్వంగానే వున్నపనియు పైజెప్పిన సలహాను అంగీకరింపజాలననియు నైజాము తిరిగి జవాబు వ్రాసెను. ఈ అభిప్రాయమును ఇండియాప్రభుత్వం ఆమోదింపజాలదు. అది నిజ సందర్భములకు ప్రత్యక్ష విరుద్ధమైనది. ఈ ఉత్తరమును వ్రాయుచున్న సమయంలోనే ఇండియా ప్రభుత్వ ప్రాంతంలోనికి దాడులు జరుగుచున్నట్లుగా సమాచారము వచ్చుచున్నది. కాబట్టి రజాకార్లను రద్దుచేయవలసినదనియు, సంస్థానములో శాంతిభద్రతలను నెలకొల్పుటకై అవసరమని తోచినంత సేనను సికింద్రాబాదుకు తిరిగి రానిచ్చుటకు సౌకర్యమును కలుగజేయవలసినదనియు మరొకమారు నైజాముప్రభుత్వమును ఇండియా గవర్నమెంటు కోరుచున్నది. ఈ మనవిని నైజాముప్రభుత్వము తప్పక ఆదరించి వెంటనే తదనుగుణముగా వ్యవహరించునని ఇండియా గవర్నమెంటు ఆశించుచున్నది. ఇట్లు,

వి. పి. మీనన్,

లాయక్ అలీ లేఖ

10-9-48 తేదిని ఇండియా ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూగారికి లాయికాలీ వ్రాసిన ఉత్తరము.

పండిట్ జవహరిలాలు నెహ్రూ మహాశయా!

7-9-48 తేదీని ఇండియా ప్రభుత్వ సంస్థానశాఖవారు వ్రాసిన లేఖను దయచేసి చూడండి.

రజాకార్ల సంఘము విషయములో ఇండియాప్రభుత్వ ధోరణిని నైజాము ప్రభుత్వము గ్రహించినది. సంస్థానములోని శాంతిభద్రతల పరిస్థితులనుగూర్చి భారతదేశ పత్రికలు చేయుచున్న కల్పిత ప్రచారమును ఇండియా గవర్నమెంటు నమ్ముచున్నందుకు మాకు చాలా ఆశ్చర్యమగుచున్నది. ఈ ప్రచారమును ఆధార ప్రమాణంగా స్వీకరించి ఇండియా గవర్నమెంటు కొన్ని కోరికలను సూచించుటకూడా ఆశ్చర్యకరముగా నున్నది. అట్టి కోరికలను ఇండియా గవర్నమెంటు కోరుటకు తగిన సందర్భశుద్ధిగాని న్యాయసమ్మతముగాని లేదు. ఇండియా గవర్నమెంటువారు చేయగోరిన పనులు ఉభయ ప్రభుత్వములకు మధ్యనున్న యథాతథపు ఒడంబడికను ఉల్లంఘించునట్టివై యున్నవి. నైజాము ప్రభుత్వము మరొకసారి నొక్కి వక్కాణింపగోరేది ముఖ్యవిషయ మేమనగా, మా సరిహద్దులకు ఆవలనున్న ప్రదేశాలనుండి మా సరిహద్దులమీదకు దాడులు జరుగుచుండుటవల్ల ఇండియా యూనియను ప్రాంతములవల్ల మాకు ఉపద్రవము సంభవింప గలదనెడి భీతియొకటి ప్రబలమైనది. అందుకు ఫలితముగా యీ రజాకార్ల ఉద్యమము ఉద్భవించినది. మా సరిహద్దులకు ఆవలనున్న ప్రదేశాలనుండి వచ్చుచున్న జట్టుల అక్రమచర్యలను గమనించకుండా వాటితో సంబంధంలేని ప్రత్యేక అంశంగా రజాకార్ల ఉద్యమమును విమర్శించుటకు వీలులేదు. ఇండియా గవర్నమెంటుకు నైజాము ప్రభుత్వానికి సమాధాన కరమైన ఒడంబడిక జరిగినవెంటనే ఈ రజాకార్ల ఉద్యమము అంతరానము కాగలదు. అట్టి సమాధానకరమైన ఒడంబడిక ఏర్పడని సందర్భంలో యీ రజాకార్ల ఉద్యమము నణచు విషయములో నైజాము ప్రభుత్వము చర్యలను జరుపుట సమంజసనీయమును కాదని, మా అభిప్రాయము. అట్టి సమాధానముకొరకై నైజాము ప్రభుత్వము అనేకసార్లు ప్రయత్నము చేసిందికాని ఆయా రాష్ట్రీయ ప్రభుత్వములున్ను ఇండియా గవర్నమెంటున్ను యీ విషయములో కలిసిరానందున మా సమాధాన ప్రయత్నములు విఫలమైనవి. ఇదివలలో జరిగిన ఉత్తరప్రత్యుత్తరములవల్ల యీ విషయము బోధపడగలదు. ఆ ఉత్తరములను సులభముగా మీరు పరిశీలించుటకై వాటినకళ్లను ఇంతతో పంపుచున్నాము.

(1) 29-11-47 తేదీగల ఉత్తరము హైదరాబాదు ప్రభుత్వపు విదేశాంగ వ్యవహార మంత్రివద్దనుండి ఇండియా ప్రభుత్వపు సంస్థానశాఖా కార్యదర్శికి-(2) 8-12-47 తేదీగల టెలిగ్రాము హైదరాబాదు ప్రధానివద్దనుండి మద్రాసు, బొంబాయి, మధ్యపరగణాల ప్రధాన మంత్రులకు (3) 24-12-47 తేదీగల ఉత్తరము హైదరాబాదు ప్రభుత్వ విదేశాంగ వ్యవహారమంత్రి వద్దనుండి ఇండియా ప్రభుత్వ సంస్థాన శాఖా కార్యదర్శికి - (4) 15-1-48 తేదీగల ఉత్తరము హైదరాబాదు ప్రభుత్వ విదేశాంగమంత్రివద్దనుండి హైదరాబాదులోనున్న ఇండియా ప్రభుత్వపు ఏజెంటు జనరలుకు, (5) 5-4-48 తేదీగల ఉత్తరములోని కొంత భాగము హైదరాబాదు ప్రధాని వద్దనుండి ఇండియా ప్రధానికి (6) 23-5-48 తేదీగల ఉత్తరములోని భాగము - హైదరాబాదు ప్రధానివద్దనుండి ఇండియా ప్రధానికి (7) 23-3-48 తేదీగల ఉత్తరము హైదరాబాదు విదేశాంగమంత్రి వద్దనుండి ఇండియా ప్రభుత్వ సంస్థాన శాఖా కార్యదర్శికి.

పెద్ద రాజ్యాంగ వ్యవహార సమస్యలెట్లున్నను, పరిస్థితులను సవ్యమైన ధోరణిలోనికి తీసికొని వచ్చుట హైదరాబాదు సంస్థానమునకును, యుగయుగాలను ప్రాంతాలకును క్షేమకరముగా నుండుటకై ఒక సమష్టిచర్య జరుపుట అవసరము కనుక, సరిహద్దు ప్రాంతములందు శాంతిభద్రతలను నెలకొల్పుటకై ఆయా సరిహద్దు ప్రాంతముల ప్రభుత్వములతో యీ విషయమై చర్చించుటకు నైజాము ప్రభుత్వము యిష్టపడినను సంసిద్ధంగానే ఉన్నది.

హైదరాబాదు ప్రాంతంమీదకు జరుగుచున్న దాడులు కేవలము శాంతిరక్షణ జనులకును, పోలీసులకును మాత్రమే సంబంధించినవి కావనియు, ఈ ప్రభుత్వమువల్ల ఎటువంటి ప్రకోపకారణము లేకపోయినప్పటికి, నుండుగానే శాంతభంగము చేసిరని, ఇండియా ప్రభుత్వసేనలు మా సంస్థాన ప్రాంతములోనికి దండెత్తుచున్నవను విషయము 6-9-48 తేదీని కోఠారువద్ద జరిగిన సంఘటనవల్ల మరొకమారు నిరూపింపబడినట్లయినది. హైదరాబాదు ప్రభుత్వ ప్రాంతము నుండియే ఇండియా ప్రభుత్వ ప్రాంతములోనికి దాడులు జరుగుచున్నవను మాట అసత్యము. మీరు మిక్కిలి అనేక మాసముల నుండియు యిరుసుపారుగ ప్రాంతాల నుండి మా సంస్థానములోనికి అక్రమంగా దాడులు జరుగుతూ ఉంటే మేమే సహించి ఉంటున్నాము.

సికింద్రాబాదులో ఇండియా గవర్నమెంటు తమ సేనలను ఉంచవలెనని కోరుటయున్ను ఆ సేనలు అచటికి చేరుటకు త్రోవ యివ్వవలసినదిగా కోరుటయున్ను నైజాము గవర్నమెంటుకు చాలా చింతగా ఉన్నది. హైదరాబాదు సంస్థానంలో ఇదివరకు ఉంచబడిన సేనలు ఏ సంధిపత్రముల ననుసరించి ఉంచబడెనో ఆ సంధిపత్రములు 15-8-47 తేదీతో అంతరించినవి. కనుక, యథాతథపు ఒడంబడిక అనేది ఒకటి మనకు ఉండినప్పటికి లేక పోయినప్పటికి 15-8-47 తేదీ నాటికి భారత సేనలు హైదరాబాదును విడిచిపోవలసినవై యుండెను. ఈ విషయమును నేను వ్రాసిన 5-4-48 తేదీ గల ఉత్తరములో విశదపరచితిని. ఆ సందర్భమును సబబును ఇండియా గవర్నమెంటు గ్రహించి తమ సేనలను తొలగించి యుండెను. 1947 నవంబరు మాసములో వ్రాసికొండిన యథాతథపు ఒడంబడిక ననుసరించి ప్రస్తుతము ఉభయ ప్రభుత్వాలకు వ్యవహారసంబంధము లేర్పడియున్నవి. ఈ ఒడంబడిక ప్రకారముగా హైదరాబాదులోని ఆంతరంగిక పరిపాలనా వ్యవహారములందు దోక్కము కలుగజేసుకొనుటకు ఇండియా గవర్నమెంటుకు హక్కులేదు.

బయటి ప్రాంతాలవారి తంత్రముల మూలంగా అనేక విద్రోహచర్యలు జరుగుచుండినప్పటికి సంస్థానములో శాంతిని నెలకొల్పుటకు చాలావరకు నైజాము గవర్నమెంటు జయప్రదంగా ప్రయత్నించినది. కాబట్టి ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దుటకు నైజాము ప్రభుత్వము తగిన సమర్థత గలదనియే విశ్వసించుచున్నది. సికింద్రాబాదులో యుంచేనిమిత్తమై ఇండియా గవర్నమెంటు తమ సేనలను పంపదలంచినారనేవిషయమును నైజాంప్రభుత్వము చాలా తీవ్రమైనవిషయముగా పరిగణించుచున్నది. అట్టి వ్యగ్రచర్యవల్ల యథాతథపు ఒడంబడిక ఉల్లంఘింపబడిన ట్లగుటయేగాక నైజాము సంస్థానములో నైజాము ప్రభుత్వమునకు గల సర్వస్వతంత్రాధికారమును కూడా ధిక్కరించి ఇండియా గవర్నమెంటు హద్దుమీరి ప్రవర్తించినట్లగును కాబట్టి ఇండియా గవర్నమెంటు అటువంటి సంకల్పమును విరమించగలదని ఆశించుచున్నాము.

అట్టి చర్యవల్ల చాలా దారుణమైన ఫలితములు సంభవింపగలవు. అందువల్ల భిన్నమతి సంఘములమధ్య ఈ సంస్థానములోనే గాక, వెలుపలకూడా పరిస్థితులు విషమించగలవు. ఇట్లు,

మీరు లాయికాలీ.

వి. పి. మీనన్ లేఖ

11-9-48 తేదీని వి. పి. మీనన్‌గారు నైజాము ప్రభుత్వ ప్రధాని లాయికాలీగారికి వ్రాసిన లేఖ:

మీరు 10-9-48 తేదీని ఇండియా ప్రధానికి వ్రాసిన లేఖయొక్క నకలును ముందుగా నాకు పంపినటువంటిది నే డుదయము నాకు చేరినవి. ప్రస్తుత పరిస్థితులను ఉన్నవి ఉన్నట్లుగా నైజాము ప్రభుత్వము గ్రహింపదలంచుట లేదనియు, ఆ పరిస్థితులను ఏ రీతిగా యితరులు గ్రహింపవలెనని మీరు కోరుచున్నారో ఆ రీతిగానే గ్రహింపదలంచుచున్నదనియు ఇప్పుడు విశదమగుచున్నది. మీ ఉత్తరములో వ్రాయబడిన యీ క్రింది వాక్యములను మరోవిధముగా అన్వయించుటకు వీలులేదు.

1. సంస్థాన సరిహద్దులకు వెలుపలనుండి సంస్థాన ప్రాంతములోనికి జరుపబడుచున్న దాడుల మూలంగాను ఇండియా ప్రభుత్వ ప్రాంతమునుండి ఉపద్రవము రాగలదనే భీతిమూలంగాను రజాకార్ల ఉద్యమం ఉద్భవించినది.

2. హైదరాబాదు మీదకు సాగింపబడుచున్న అక్రమ వ్యగ్రచర్యలు పొరుగు ప్రాంతాలలోని సాధారణ ప్రజలకును పోలీసులకును మాత్రమే సంబంధించినవి కావనియు భారత ప్రభుత్వ సైన్యము కూడా యిందుకు ఉపక్రమించినదనియు కోఠారులో 6-9-48 తేదీని జరిగిన సంఘర్షణవల్ల నే బయటపడుచున్నది.

3. సంస్థానంలోని పోలీసు చర్యలన్నియు విశేషముగా, సంస్థానమునకు బయటనున్న పౌరతంత్రములవల్లనే ప్రేరేపింపబడుచున్నవి.

4. అటువంటి చర్యలు పొసగుచున్నను సంస్థానంలో శాంతిని నెలకొల్పుటకు నైజాము ప్రభుత్వం సమర్థంగా వ్యవహరింపగల్గుచున్నది. పరిస్థితులను చక్కదిద్దగల సామర్థ్యము సంస్థాన ప్రభుత్వమునకు కలదనే తలంచుచున్నాము.

పైన ఉదహరించిన జాగ్రతలన్నియు పర్యవిరుద్ధములు. ఆయాసందర్భములన్నింటిలోను వ్యగ్రచర్యలు హైదరాబాదు సంస్థానమువారినుండియే ఆరంభమైనవి. సంస్థానములో ప్రస్తుతము అనులునందున్న అధికారము అరణ్యమృగాల అధికారము వంటిదే గాని మరొకటికాదు. రజాకార్లున్ను వారి అనుచరులును అసహాయులైన పౌరులపైపడి సంహరించుచున్నారు. లేదా తమ ఉత్సవంలో చేరనటువంటి వారిని, తమతో ఏకీభవించనటువంటి వారిని విరుచుకొని తినుచున్నారు సంస్థానములో శాంతి భద్రతలను నెలకొల్పుటకు రజాకార్లను వారి ప్రయోజకులు భటసంఘములను రద్దుచేయవలెను. సికింద్రాబాదులోనికి తిరిగి భారత ప్రభుత్వసేనలను రానీయవలెను. ఈ విషయములు 31-8-48 తేదీని నైజాముకు ఇండియా గవర్నరు జనరలు వ్రాసినలేఖలోను, 7-9-48 తేదీని ఇండియా గవర్నమెంటు తరపున నేను వ్రాసిన లేఖలోను సూచింపబడెను కాని, నైజాము ప్రభుత్వం నిజపరిస్థితులను గమనించి ఆ రెండుపనులను చేయదలంచుట లేదని ఇండియా గవర్నమెంటు నిర్ణయించుచున్నది. కనుక, యీ రెండు సంకల్పములను సాధించుటకు ఇండియా గవర్నమెంటువారు అవసరమని భావించెడి చర్యలను జరుపుటకు స్వతంత్రులై యున్నారు. అందువల్ల కలిగెడి ఫలితములు ఎంతదారుణంగా పరిణమించినను, అందుకు నైజాము ప్రభుత్వమే బాధ్యతవహింపకలసినదనును.

ఇట్లు

వి. పి. మీనను.

నైజాం జవాబు

10-9-48 తేదీని ఇండియా గవర్నరు జనరలు వ్రాసిన లేఖకు నైజాము యీక్రింది తంతివార్తను జవాబుగా పంపెనట.

10-9-48 తేదీ గల మీ ఉత్తరము మీ ఏజంటు జనరలుద్వారా నాకు చేరినది మీరు నా అభిప్రాయధోరణిని గమనించలేదు. శాంతిని నెలకొల్పుటకు సికింద్రాబాదులో భారత సేనలను దించుటకు అవకాశ మివ్వవలసినదనియు రజాకార్లను నిషేధించవలసినదనియు వ్రాసిరి. సరిహద్దు ప్రాంత పరిస్థితులు బాగుపడి ప్రస్తుతపు ఉద్రేకము కొంత శాంతించినప్పుడు రజాకార్ల ఉద్యమమును అణచుటకు తగిన చర్యలను నేను జరిపెదనని తెలియజేసియుంటిని. మా దేశంలో ఉన్న శాంతిభద్రతల నిజపరిస్థితి మీకు నివేదింపబడిన ప్రకారంగా గాక అన్యథా ఉన్నది. అట్టిస్థితిలో ఇటువంటి శాంతిని నెలకొల్పుటకు సంస్థాన సేనలు కాకుండా భారతప్రభుత్వ సేనలే ఇచటికి రావలసి యున్నదనియు వాదించే యెడల ఆహ్వాన ఎట్లూ ఉందో చూడండి. మా సంస్థాన సేనలు అక్కడకు రానివైన యెడల అవి ఉండడమే అనవసరమగును. ఇప్పుడు మీరు పంకల్పించిన చర్యయొక్క న్యాయశాస్త్ర నైతిక పరమార్థములమాట ఎట్లున్నప్పటికీ, అందుమూలంగా పరిస్థితులు శాంతించుటకు బదులుగా ఇదివరకెన్నడూ లేని సంక్షోభ మొకటి ఆవిర్భవించును కాబట్టి యీ విషయములో ఇతి ఫలితచర్యలను జరుపుటకు పూర్వము ఉభయ ప్రభుత్వములున్ను సర్వమైన దృష్టితో ఈసమస్యలను పరిశీలించవలసి యున్నదని నాఅభిప్రాయము. ఇట్లు,

నైజాము.

సి. ఆర్. తంతివార్త

12-9-48 తేదీని నైజాముకు ఇండియా గవర్నరు జనరలు పంపిన తంతివార్త

మీ తంతివార్త నాకు నేడు చేరినది ఈ వ్యవహార విషయము ఇంకా చర్చింపదగినదికాదు. కాని, నిజ సంపర్భములు మీకు ఎరుకపరుచుటకే తిరిగి వ్రాయుచున్నాను. యథాతథపు ఒడంబడిక వ్రాసి కోబడిన స్వల్పకాలములోనే ఉభయ ప్రభుత్వముల పరస్పర విశ్వాసమును నూచించుటకై భారతసేనలు సంస్థానములోనుండి తొలగింపబడెను. కాని యిప్పుడు సంస్థానంలో శాంతిభద్రతలు పూర్తిగా భంగమైనవి. ఆయా ప్రదేశాలలో ఆయా కులములందు సంక్షోభ కారకులైనవారు రజాకారు అయినప్పటికీ, కమ్యూనిస్టులు అయినప్పటికీ, వారిని మీ ప్రభుత్వము దండించ లేకపోయినది కాబట్టి యీ కలహమంతటిని ఇండియా గవర్నమెంటు చూస్తూ నిరాహాయులమై మాత్రము కాపాడుకుంటూ ఉండుటకు వీలులేదు.

మీరు అవలంబించిన ధోరణినిచూచి భారతదేశములోని మహమ్మదీయులు కూడా కూర్చోలేకుంటలేదు. మా ప్రభుత్వము అవలంబింపనున్న చర్యలను వారుకూడా కూర్చిందు చున్నారు. మా ప్రభుత్వము జరుపదలంచిన చర్యలకన్న మత సంఘముల మధ్య ఉద్రేకభావములు చెలరేగునన్నే విషయము నేను అంగీకరింపను. మీరుమిక్కిలి సైదాబాదులో ప్రజలకు ధైర్యమును శాంతిని నెలకొల్పినయెడల, యావద్భారతదేశములోని మహమ్మదీయులును అందుకు ఆనందించగలరు. నా సలహాను మీరు ఇష్టపడినైనను త్రోసివేయరని ఇంకను ఆశించుచున్నాము.

వెటరినరీ పరీక్షలు

జాల్తేరు, సెప్టెంబరు 10: ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారు ఇట్లు వ్రాయుచున్నారు: 1948లో గాని, అంతకుముందుగాని జరిగిన వెటరినరీ పరీక్షలలో ఫెయిల్ అయిన అభ్యర్థుల సౌకర్యార్థం, '49,' 50 సంవత్సరములలో కూడ '48-వ సంవత్సరపు పాఠ్య ప్రణాళిక ననుసరించియే వెటరినరీ పరీక్షలు జరుగునని 15-6-48 తేదీ పోస్టుగెంట్ జార్జి గెజట్‌లో ప్రకటితమైనది. దానిని పురస్కరించుకొని ఆ నిబంధనల ప్రకారముగాని, 2-12-47 తేదీ గెజట్‌లో ప్రకటితమైన నూతన నిబంధనల ననుసరించి గాని పరీక్షలకు కూర్చొను అవకాశము అభ్యర్థులకు విడిచి పెట్టడమయినది. పాత నిబంధనల ప్రకారం ప్రొగ్రెస్షన్ పొంది, కొత్త నిబంధనల ప్రకారం పరీక్షలకు కూర్చొన నుద్దేశించు అభ్యర్థులు, పరీక్షకు దరఖాస్తు పెట్టుకొనునప్పుడే రెండవ పార్టులో తమ ఆప్షనల్ సబ్జెక్టులు దరఖాస్తు చేయవలెను.

మదరాసు నూలు ధరలు

మధుర మిల్లులు:	
36 యస్ గ్రే (5 పౌనులు)	35 10 0
80 యస్	48 12 0
కోయంబత్తూరు మరి యితర మిల్లులు:	
2 యస్ గ్రే (10 పౌనులు)	8 0 0
6 యస్	12 0 0
10 యస్	15 6 0
16 యస్	19 6 0
19 యస్	23 0 0
20½ ఎస్ ఇతర రకములు	24 4 0
40' ఎస్ తిరుమూర్తి	39 8 0
40' ఎస్ పళనిఆండవర్	39 8 0
40' ఎస్ సరోజా	39 0 0
40' ఎస్ కమలా	39 0 0
40' ఎస్ మహాలక్ష్మి	39 4 0
40' ఎస్ ఇతర రకములు	38 8 0
60' ఎస్ (కొత్తగా మొదలు రకం) (5 పౌనులు)	39 8 0
60' ఎస్ రంగపిలాస్	38 8 0
60' ఎస్ త్రిచ్చి	38 4 0
60' ఎస్ ఇతర మార్కులు	38 12 0
80' ఎస్ టైగర్	49 0 0
80' ఎస్ ఇతర రకములు	49 0 0
80' ఎస్ (10 పౌనులు)	32 4 0
80' ఎస్	35 4 0
80' ఎస్	35 8 0

మద్రాసులో హవుమార్కెటు

ఇనుము కొయ్యమరచీలలు (షిల్లింగులేటు. అణాలు 14నుండి రు 1-8-0 వరకు; ఇత్తడి నీటికుళాయిలు ఒక్కొక్కటి ½" రు. 2/-½" రు 2-8-0 ¾ రు 3-8-0. యం. యస్. చదరపు యిరుసులు (హండ్రెడ్ వెయిట్ 1 కి) రు 17-4-0 యం. యస్. నుండ్రని పట్టెలు ½" పైగా రు 17-4-0 1/2" రు 17-7-0 3/8" రు18-8-0 1/4" రు 21 (హండ్రెడ్ వెయిట్) మలాం తెరులు 10 జి.రు21-8-0 24 జి. రు22-10-0 26 జి. రు 24-8-0 (హండ్రెడ్ వెయిట్) బేలింగ్ పీపాకట్లు ¾" రు 22-4-0 ½" రు 54-12-0 హండ్రెడ్ వెయిట్. మలాంతిగెలు హండ్రెడ్ వెయిట్ 1 కి రు 31-8-0 నుండి 44-4-0 ముర్కుతీగెలు 12 జి రు 39-0-0 హండ్రెడ్ వెయిట్ 1 కి యం. యస్. గడియలు చీలలు 1/4" 5/16" పౌను 1 కి రు 1-12-0 3/8" రు 1-0-0 ½" 0-10-0 నుండి 0-12-0 కోణములు చేరులు హండ్రెడ్ వెయిట్ 1 కి 16-12-0 నుండి రు 17-12-0 ఆర్. యస్. దాచాకుర్లు హండ్రెడ్ వెయిట్ 1 కి రు 16-12-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 12:

అక్టోబరు	31.11/
డిశంబరు	30.80/
మార్చి	30 64/30 65
మే	30.69/
30 41 జూలై	29 88/29.89
ఆక్టోబర్	26.42/
నా. డిశంబరు	28.[illegible]/
నా. షిల్లింగ్	2 0
అక్టోబరు (నిల్వలు)	81 27
	80.04

FLY BY TOA
INDIAN OVERSEAS AIRLINES LTD.
to
NAGPUR
సికింద్రాబాదు ఆఫీసు,
కనక బిల్డింగ్సు,
26, జాండర్ రోడ్,
మదరాసు.
టెలిఫోన్: 84490.

STAR LINE
Fly your freight.

నోటీసు

యలమంచిలి డి। ము॥ కోర్టులో

S. C. 118/48.

వాది: శిద్దాబత్తుల సుబ్బారావుగారు.

ప్రతి॥ లు: (1) యిటికోపాలస్వామి, యీ అతిశాయాణ.

ప్రతివాదులు వాదిపేర తే 8-6-42దీ ని వ్రాయించి యిచ్చిన ప్రాంసరీ నోటు రు. 159-2-0 లు ఖర్చులు వగైరాలు రాబట్టుటకు దావాచేయగా సమన్లు 2 ప్రతివాదికి సర్వు కాలేదు. సదరుదావా 20-9-48 తేదీకి వాయిదా వేయబడినది. అందుకు 2 ప్ర. ది ఏమైనా ఆక్షేపణలున్నయెడల సదరు తేదీని కోర్టులో తెలియపర్చుకోవలెను. లేనియెడల 2 ప్ర. ది పక్షాన తీర్పు కాబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

జెట్టి సూర్యారావు,
వాది తరపు అడ్వకేటు.

అమ్మకము

వ్యవసాయపు మెషినరి, డీశల్ ఇంజనులు, పంపు సెట్లు, సెంట్రిఫ్యూగల్ పంపులు, ఎలెక్ట్రిక్ మోటార్లు, సరసమైన ధరలకు వెంటనే స్టాకుండి కొరకును. తేదా ఫార్వర్డ్డు డెలివరికై కొరకును. వ్యాపారవిరయములకు వ్రాయుము.

Larsen & Toubro Limited,
Post Box No. 295,
120, Armenian St., Madras.

ఫౌంటెన్ కలాలతో
వ్రాయడం సులభం
ఎన్నుకోడానికి
చాలరకాలు కలవు.
పార్కర్
వాటర్ మన్
కన్వేస్టు ఆస్ట్రేలియన్
మెంట్ మోర్
ఎవర్ పార్కు
మీ ఫర్సు
ఫ్లాటినం
స్వాన్
మంచి రకం పేరాలు
పార్కర్ - సూపర్ క్రోం
పార్కర్ క్వింక్ - స్టీల్ పెన్సు.
రోనివారికి హుర్తి లేటలోగు పంపబడును.
P. ORR & SONS, LTD.
MADRAS.

WATCHES OF DISTINCTION
Swiss Made. Gtd 3 Years.

LADIES
17 Jewels Chrome Steel back Rs 95
Rolled Gold Rs 110
5 Jewels Rs 67
5 Jewels Chrome Case with silk band Rs 40

SPECIAL Quality.
15 Jewels Rolled Gold Steel Back Dustproof. Rs 85
4 Jewels Chrome Centre-Sec Rs. 30
15 Jewels Centre-Second Rs 65

Order or write for catalogue
OMER & CO. (Importers A. P.)
142/6, Radha Bazar Street, Calcutta.

కావలెను

రాయల్ ఇండియన్ నేవీలో శాశ్వత సర్వీసుకు స్టోకర్లు, బాయిస్ కావలెను దిగువ విధముగా అర్హతలు కలిగి వుండవలెను.

స్టోకర్లు బ్రాంచికి: ఎత్తు 5'-4"; తూకం 115 పౌనులు; రొమ్ము 31"-33"; విద్య- V ఫారం ప్యాసు కావలెను; వయసు 18-21 సంలు.

బాయిస్‌కు: ఎత్తు 5'-1"; తూకం 94 పౌనులు. రొమ్ము 28"-30"; విద్య - IV ఫారం ప్యాసు కావలెను; వయసు - 15½-16½ సంలు.

జీతము: స్టోకర్లు: రు. 36/- + రు. 12/8- డియర్‌నెస్ అలవెన్సు.

బాయిస్: ట్రెయినింగు సమయమున రు. 15/-; 1½ సం॥ ట్రెయినింగు తర్వాత రు. 36/- + రు. 12/8- డియర్‌నెస్ అలవెన్సు.

జీతముకాక స్టోకర్లకు, బాయిస్‌కు ఉచితముగ భోజనము, బట్టలు, వసతియివ్వబడును.

మిగత వివరములకు మీదగ్గరి రిక్రూటింగు ఆఫీసుకు దరఖాస్తు చేయుడు.

HQ రిక్రూటింగు ఆఫీసు, రెసిడెన్సి రోడు; పి. బి. నెం. 62, బెంగుళూరు.

అసిస్టెంటు రిక్రూటింగు ఆఫీసు, పుసుపేటలైన్సు, మద్రాసు.

,, ఓల్డు CMH బిల్డింగ్సు, రెడ్‌ఫీల్డ్సు, కోయంబత్తూరు.

,, క్లైవులైన్సు, తిరుచ్చినాపల్లి.

పోస్టాఫీ అసిస్టంటు రిక్రూటింగు ఆఫీసు, A F(1) బిల్డింగ్సు, కాలికట్.

,, కేరాఫ్ ట్రావెలర్సు బంగళా, ఎర్నాకులం, కొచ్చిన్ స్టేటు.

నోటీసు

1945 సం.పు మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు అక్టుయొక్క 47-వ సెక్షనుక్రింద నోటీసు

కార్నీశ్వరర్ పెగోడా ప్రదేశపు అభివృద్ధి ప్రణాళిక

మద్రాసుపట్టణ అభివృద్ధికిగాను బోర్డు ఆఫ్ ట్రస్టీలు దేవస్థానాలలో వివరించిన హద్దులలోనున్న ప్రదేశమునకు ఒక అభివృద్ధి ప్రణాళిక నిర్మించియున్నారు.

ఈ ప్రణాళిక వివరములన్నియు, ఈ క్రింద తెలిపిన డాక్యుమెంట్లతోసహా నెం. 160, మౌంట్‌రోడ్డు, మద్రాసు నందున్న బోర్డు ఆఫీసునందు, పనివుకాని ఏ దినము, పనివను ఆఫీసు వేళలలో (ఉ. 11 గం. సా. 5 గం.ల మధ్య) ఉచితముగా చూచికొనవచ్చును.

(ఎ) ప్రణాళికయొక్క చిత్తు నిబంధనలు.

(బి) ప్రణాళికలో చేరియున్న ప్రదేశపు మ్యాపు. (ప్లాన్ నెం. 1)

(సి) అక్వయిరు చేయదలచి యున్న స్థలమునుగురించిన స్టేటుమెంటు

(డి) బెటర్‌మెంటు రుసుము వసూలు చేయదలచిన భూమి స్టేటుమెంటు.

రెండవ పేరగ్రాఫ్‌లో (ఎ), to (డి) అయిటంలలో తెల్పియున్న డాక్యుమెంట్ల కాపీలు బోర్డు ఛైర్మనుగారిదగ్గర రు. 2/-లు రొక్కముగ చెల్లించి పొందవచ్చును. ప్రణాళికలో ఒకభాగమైయున్న నెం. 2 ప్లాను కాపీకూడ ఛైర్మనుగారిదగ్గ రు. 2/-లు చెల్లించి పొందవచ్చును.

ప్రణాళికలో ఉండియున్న ప్రతిపాదనకు లిఖితపూర్వకమైన ఆక్షేపణ లేవైనను 22-11-48న గాని ఆలోపునగాని బోర్డు ఛైర్మనుగారిచే స్వీకరింపబడును.

షెడ్యూలు

ఉ. ఆ. రు. కు. పరిహద్దులు

ఉత్తరమున: ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆఫీసు, కృష్ణంపేట రుద్రభూ

ప్రకటన

ఆయిల్ మిల్ యజమానులకు - మనవి

అరిగిపోయిన మీ యెక్సుపెల్లరు విడి సామానులను 20 సంవత్సరములనుండి అనుభవముగల వారి సలహాలతో కొత్తసామానులతో సమానముగా పనిచేయునట్లు వెల్డింగ్ టర్నింగు చేయించి కేస్‌హార్డినింగ్ టెంపరు యిచ్చి సకాలములో సప్లయి చేయగలము. ధరలు చాల సరిసముగా నున్నవి. ఒకసారి మీ పాతసామానులను మాకు పంపి మా పనితనము చూచిన మీకే తెలియగలదు.

ఈశ్వర ట్రేడింగ్ కంపెనీ,
బెజవాడ.

DEAFNESS

Partial or total-complicated with bee noises and other troubles - how long and what causes-cured radically and permanently in four weeks by our safe sure world wide reputed and tested Herbs home-treatment Guaranteed cent per cent success. Particulars on request Please Correspond in English.
Kamala Works (A.P) Panchpora Bengs

మంచి పడుచు దనంగా వుండండి.

జగత్ప్రసిద్ధమైన చికిత్స

జీవశక్తి, బలమూ కోల్పోయి నీరసంగానూ అలసటగానూ ఎందుకు వుండాలి? బలంగానూ, దృఢంగానూ, ఉత్సాహంగానూ వుండండి వేలకొలది జనులు చేయునట్లు మీరూ చేయండి—ఆదర్శ ప్రాయమైన టానిక్—విశేషశక్తిగల డాక్టర్లచే పరీక్షింపబడి నిరూపింపబడిన వైల్ బీన్సు సేవించండి వైల్ బీన్సులో కద్ది విలువగల వనస్పతి ద్రవ్యములకలవు. అవి అపాయకరమైన మలినములను శరీరమునుండి పోగొట్టి, తిరిగి బలం చేకూర్చి, రక్తమును పరిశుభ్రపరచును వైల్ బీన్సు మిమ్మల్ని దృఢంగానూ, ఉత్సాహంగానూ వుంచి మలబద్ధం, కడుపుబ్బరి, కాళేయ, పైత్యం, బాధాకరమైన శిరోశూళ, ఇంకా మీ జీవితాన్ని చెరిచే అనేకరకాల జబ్బులనుంచి మీకు విముక్తినిచ్చును.

ఈ రాత్రే వైల్ బీన్సు సేవించి మొదలిడండి. మీరు కొత్తగా కవితానందం పొందినట్లే అనుభవిస్తారు.

అందరు మొదట విక్రేతలు వైల్ బీన్సు అమ్మెదరు. ఏజంట్లు: దాదా అండ్ కో. సైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

కుష్ఠు బొల్లి

వగైరా మేహమూచ్చులు, సెగ, నవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గోదావరి జిల్లా.

లిల్లీ టాయిలెట్ పౌడరు

ప్రతిచోట దొరకును.
Manufacturers
RATNA TOILET WORKS,
3, Seenumudali St., G.T., Madras

ఇప్పుడు యీ అద్భుతమైన బాధానివారక ద్రావకమును

కుఱుపులు

మొటిమలు, వ్రణాలకు వాడండి.
మీ కెమిస్టువద్దగాని బజారులో గాని దొరకును.

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

D.D.D. PRESCRIPTION

శ్రీమద్భగవద్గీత (తెలుగు)

పంచమముద్రణము: వెల రూ 4-0-0.
(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
సంస్కృతమూలము. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7, తంబు శెట్టి వీధి — జి. టి. మదరాసు.

గాంధీహత్య కేసు

గుర్తింపు విన్యాసములపై బొంబాయి ప్రధాన మేజస్ట్రేటు సాక్ష్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: గాంధీ హత్యకేసు ముద్దాయిలను వివిధ సాక్షులచేత గుర్తింప జేయుటకు, బొంబాయిరాష్ట్ర ప్రధాన మేజస్ట్రేటు ఆస్కార్ బ్రౌన్, తాను మొత్తం 11 గుర్తింపు విన్యాసములను నడిపితినని నేడు ఢిల్లీ, లాల్ ఖిల్లాలో హత్యకేసు విచారణ సందర్భములో వెల్లడించెను.

"మొట్టమొదటి గుర్తింపు విన్యాసము ఫిబ్రవరి 21 వ తేదీన జరిగినది. రెండవది మార్చి 2 వ, మూడవది మార్చి 16 న జరిగినవి. ఈఅన్ని విన్యాసములలోనూ గుర్తింపులు సక్రమంగా జరిగేటట్లు చూచుటకు, నా గౌరవ మేజస్ట్రేట్లను పంచాయతీదారులుగా ఏర్పాటు చేసితిని. ఒక మేజస్ట్రేటు ఖైదువద్దకు వెళ్లి ముద్దాయిలను నా కోర్టు వద్దకు తీసికొనివచ్చెను. విన్యాసములు నాగదిలోనే జరిగెను. ముద్దాయిలతోబాటు ప్రతి విన్యాసములోనూ మరికొందరు బయటివారినికూడ కూర్చుండబెట్టి, ముద్దాయిల దుస్తులను వారి ఇష్టమువచ్చినట్లు మార్చుకొనునిచ్చితిని. విన్యాసకులు సాక్షుల కే విధమైన సంజ్ఞలు చేయకుండ ముందే హెచ్చరించితిని. సాక్షులను ముద్దాయిల ఎదుటకు నేను స్వయముగా కొనివచ్చితిని. ఒక్కొక్క సాక్షి గుర్తింపు ముగించినపిదప వానిని వేరొక గదిలోనికి తీసుకు వెళ్లితిని. వారు అప్పుడు చెప్పిన వికరములను మేము వ్రాసుకొని ముద్దాయిల ఎదుటనే పంచాయితీ నివేదికగా తయారుచేసితిమి."

సాక్షి ఆస్కార్ బ్రౌన్ తాను ఏయే తేదీలలో, ఏయే ముద్దాయిలను, ఏయే సాక్షులచేత గుర్తింపజేసెనో, వారు ఏయే వివరములను తెలిపిరో, అన్నియు నేడు కోర్టులో నెల్లడించెను.

ప్రాసిక్యూటర్ ధర్మారీ ప్రశ్నకు సమాధానంగా తాను సోమవారములవాడు శనివారములు మాత్రమే కోర్టు తెరిచియుంచితినని ఆస్కార్ బ్రౌన్ అన్నాడు.

పిదప నాథూరాంగాడ్సే తరఫు న్యాయవాది మిస్టర్ ఓక్ క్రాసుపరీక్ష చేసెను.

ఓక్: ముద్దాయిలేమైన చెప్పుకోవలసియున్నదేమో మీ రెప్పుడైనా అడిగితిరా?

జవాబు: ఎప్పటికప్పుడు వారిని నే నడుగుచునే యున్నాను.

ప్రశ్న: తమ్ము ప్రజలు స్వేచ్ఛగా చూడ వీలైనట్లు ఉంచినారని ముద్దాయి లెప్పుడైన మీకు ఫిర్యాదు చేసిరా?

బ్రౌన్ జవాబు: లేదు.

ప్రశ్న: గాడ్సే, ఆప్టేలు తమకు న్యాయవాదుల సలహా అవసరమని ఎప్పుడైనా మీకు చెప్పినారా?

జవాబు: అవును, చెప్పినారు.

ప్రశ్న: పోలీసులు అట్టి సలహా వీలు లేకుండ అడ్డగించుచున్నారని కూడా మీతో చెప్పినారా?

జవాబు: ఒకసారి మాత్రమే చెప్పినారు. వెంటనే నేను పోలీసు అధికారికి కబురుచేసి, ముద్దాయిలకు న్యాయవాదుల సలహా తెచ్చుకొనుటకు హక్కున్నదనీ, కనుక అట్టి ఏర్పాట్లు చేయవలసినదని నేను ఆదేశించితిని.

ప్రశ్న: మీ ఆదేశములు నిర్వర్తింపబడినవని మీకెట్లు తెలియును?

జవాబు: తరువాత జరిగిన విన్యాస సందర్భములో ముద్దాయిల రక్షణకు మీరెట్టి ఏర్పాట్లు చేసితిరి?

జవాబు: ఏమీచేయలేదు. వారి రక్షణ బాధ్యతను నేనే స్వయముగా వహించి, ఒక హవాల్దారును, ఒక నాయక్‌ను, 8 మంది కానిస్టేబిళ్లను దగ్గరలో నిల్చుండబెట్టితిని. ఏమైనా ప్రమాదంవచ్చే సూచనఉన్నా ఒక్క ఈలతో నేను అప్రమత్తుడై ఉండేవాడను.

డాంగే:- ఢిల్లీలో ముద్దాయిలను గుర్తించటానికి ఏర్పరిచిన పెరేడ్‌లో పాల్గొన్న సాక్షులకు నిన్ను చూపించటం జరిగిన దని కర్కారే నీకు ఫిర్యాదు చేశాడని జ్ఞాపకం ఉన్నదా?

బ్రౌన్:- కర్కారేఫిర్యాదు చేయలేదని నేను అనదలుచుకోలేదు. ఆప్టే ఫిర్యాదును చెపుతుండగా నాథూరాంగాడ్సే పక్కన కూర్చుని అరుపు చెప్పినది నిజమన్నట్లు తలనూగించాడు. మిగిలిన వారితో ఏకీభవించారు.

క్రాసు పరీక్షలో మదన్లాల్ 9సార్లు విడవకుండా (తరువాత 14 రోజులు) రిమాండు చేయ వద్దాడని, బ్రౌన్ తెలిపజేశాడు.

"నారాయణ్ ఆగ్రేమార్చి 25 తేదీన బడ్గే, మదన్లాల్, కర్కారేలనూ, గజానన్ మహాదేవ్ మార్చి 16వ తేదీన నాథూరాం, గోపాల్ గాండ్సే, బడ్గే, కర్కారే, మదన్లాల్‌లనూ, గుర్తించారు. కర్కారే, మదన్లాల్, బడ్గే, ఆప్టే నాథూరాంగాడ్సే, శంకర్‌లను జోగేంద్ర సింగ్ చోప్రా మార్చి 30 వ తేదీన గుర్తించాడు. ఫిబ్రవరి చివరలో ఆప్టే, కర్కారేలను బొంబాయినుండి పైటకు తీసుకొని వెళ్లలేదు.....శంకర్ కి తెలుసు ఒక్కటే వచ్చునని తెలియుటంవల్ల తెలుసువచ్చిన ఒకరిని గుర్తింపుపెరేడ్‌లోకి తీసుకురావాలని వచ్చినది..... తమ నందరినీ కలిపి లాకప్‌లో ఉంచుతున్నారని సవర్కార్ ఫిర్యాదు చేశాడు."

ఇతడి సాక్ష్యం పూర్తి అయినది. విచారణ ఈవేళకు ముగిసినది.



కాశ్మీర్ కమీషను సభ్యులు ఎడమవైపునుండి రెండవవారిలో మొదటి క్లాహార్ హుసేన్, జోసెఫ్ కోర్బల్, రికార్డో ఎమ్. కె. వెల్లాడి (భారత విదేశశాఖ) అలీ ఫ్రెడోలాజాను, ఎగ్‌బర్టు గ్రాఫీ, డా॥ ఆర్నోల్డ్ జోసనున్నట్.

గంగానదివరదలవల్ల జలమయమైన కాశీనగరవీధులు.



వరదలు కాశీ విశ్వవిద్యాలయమునుకూడ చుట్టవేసినవి.



పడవలలో ఆహారధాన్యమును చేరవేయుచున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సభ

కెనడా హైకమిషనరు ప్రారంభోపన్యాసం

విశాఖపట్నం, సెప్టెంబరు 11: ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల మహాసభ మొన్న జయపురం మహారాజుగారి అధ్యక్షతను విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగెను. ఇండియాలోని కెనడా హైకమిషనరగు జె. కర్నే ప్రారంభించెను. విద్యార్థి సంఘ కార్యదర్శి నివేదికను చదివెను. సంఘమునకు గాంధీజీ చులకగాతి విగ్రహమును బహూకరించినందుకు మహారాజా గారికి సంఘ కార్యదర్శి కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలియజేసెను. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సి. ఆర్. రెడ్డిగారు ప్రసంగించుచు కెనడా ప్రాముఖ్యమును వివరించిరి. కర్నే ప్రసంగించుచు కెనడాదేశంలోని వ్యవసాయ పరిస్థితులను, పారిశ్రామిక విషయములను, తెలియజేసెను. ఇండియా, కెనడా రాజ్యాంగముల పోలికలను వివరించెను. అనేక పరిణామాల తర్వాత కెనడా ప్రస్తుత అవసరముల కనుగుణ్యంగా రాజ్యాంగము తయారుచేసుకొన గల్గినది. ఇండియా స్వాతంత్ర్య చట్టం తయారగుటలో కెనడా తన పాత్రను నిర్వహించినది. కెనడా ప్రభుత్వంలో వ్యావసాయకదేశం కాని అనేక పరిణామాలల్ల పారిశ్రామిక దేశంగా తయారైనది. ఇండియా రాజ్యాంగము చాలవరకు కెనడా రాజ్యాంగమును పోలియున్నది. ఇండియాకు పారిశ్రామికంగా ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నది. ఇండియాలో స్వతంత్రసిద్ధంగా సారవంతమైన క్షేత్రమెంతో ఉన్నది. ఆధునిక వ్యవసాయక యంత్రములను ఉపయోగించినచో గొప్ప పరిణామం సంభవించగలదు. ప్రస్తుతము వచ్చుచున్న పంట ఎన్నోరెట్లు అభివృద్ధి నొందగలదు. ఇండియా తన సహజ సంపదలను యిప్పుడిప్పుడే వినియోగించుకొనుచున్నది. నౌకానిర్మాణ పరిశ్రమను అభివృద్ధిచేయుటకుకూడ ఇండియాలో అనేక అవకాశము లున్నవి. ప్రతిభావంతులైనవారు ప్రకృతి సంపదలను వినియోగించుటకు ప్రయత్నించకపోయినచో ప్రకృతి సంపద లుండి ప్రయోజనం లేదు. అని కర్నే చెప్పెను. విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు జరుపుటకు వలయు సౌకర్యములు కలిగించవలసిన ఆవశ్యకతను కర్నే వివరించెను.

కర్నే యిక్కడి నౌకానిర్మాణాశ్రయమును దర్శించెను.

భాషారాష్ట్ర సంఘ పర్యటనం

మద్రాసు, సెప్టెంబరు 12: భాషారాష్ట్ర విచారణ సంఘము మద్రాసునుండి సెప్టెంబరు 15 వ తేదీన బయలుదేరి, 17 వ తేదీన మంగళూరు, 19 న కాలికట్, 21, 22 తేదీలలో కోయంబత్తూరు, దర్శించగలరని సంఘ కార్యదర్శి ప్రకటించుచున్నారు.

డాక్టరు పట్టాభిగారు

డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు సెప్టెంబరు 12 వ తేదీ పాయంత్రం విమానంలో మద్రాసు వచ్చిరి.

బర్లినులో ప్రతిష్ఠంభన మాస్కోలో సంప్రదింపులు

మాస్కో, సెప్టెంబరు 13: జూలై 31 తేదీ ముడియు మాస్కో నగరమందలి రమ్యమైన ప్రభుత్వవాహనములతో బర్లిను ప్రతిష్టంభన వ్యవహారములగూర్చి సంప్రతింపుచున్నారు. మాస్కోలోనున్న అమెరికను రాయబారి కార్యాలయమునందు అమెరికా, ఇంగ్లాండు ఫ్రాన్సు ప్రతినిధులు ముగ్గురును నేడు సమావేశమై, రష్యా ప్రభుత్వమునకు తమ యభిప్రాయములను ఏకముఖముగా ఎట్లు నివేదింపవలెనో తమలోతాము సంప్రతించుకుని నిర్ణయించిరి. జర్మనీ వ్యవహారములకు సంబంధించిన మూడురాజ్యాల స్థాయిసంఘమొకటి లండనులో కలదు. ఈ స్థాయిసంఘము నిన్న బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెను అధ్యక్షతను సమావేశమయ్యెను. ఈ స్థాయి సంఘము లండనునుండిపంపిన ఆదేశములను అనుసరించి మాస్కోనగరములో పైజెప్పిన మూడు రాజ్యాల ప్రతినిధులు తమలోతాము చర్చించుకొనిరి.

బర్లినునగరములోని అమెరికను బ్రిటిష్ ఫ్రెంచి, రష్యను సైనికాధికారులను గవర్నరులు పరస్పరముగా చర్చించుకొని తయారుచేసిన నివేదికను మాస్కోలోని మూడు రాజ్యాల ప్రతినిధులు చర్చించుచున్నారు. మీరు రేపు రష్యాప్రభుత్వ కార్యాలయమునకు పోయెదరను విషయము నిర్ధారణ కాలేదు. ఈ మూడు రాజ్యాల ప్రతినిధులు స్టాలినుతోకలిసి మాట్లాడగోరుచున్నారని తెలియుచున్నది. ఏమైనప్పటికీ యీ సమావేశ సమాలోచన చాలా విషమఘట్టమేయని భావించుచున్నారు.

డా॥ దాదూపై దక్షిణ ఆఫ్రికాప్రభుత్వచర్యలు

కేపుటవున్, సెప్టెంబరు 13: బ్రాన్సువాలు ఇండియన్ కాంగ్రెసువారు దక్షిణాఫ్రికా యూనియను పార్లమెంటులో దేశోపద్రవకరమైన అత్యంతాపకర విషయమై అజర్నమెంటు తీర్మానమును ప్రతిపాదించవలసినదిగా యూనియను పార్లమెంటులోని యునైటెడ్ పార్టీ సభ్యులకు తంతివంపిరి.

డా॥ దాదూగారును, డా॥ నాయకరుగారును దక్షిణాఫ్రికా భారతీయుల వ్యవహార విషయమై మాట్లాడుటకు దక్షిణాఫ్రికానుండి ప్యారిసు పోదలచిరి. అచట జరుగనున్న ఐక్యరాజ్యసభకు పోదలంచిరి. కాని, వారికి యివ్వబడిన ప్రయాణానుమతిపత్రములను ద. ఆఫ్రికా ప్రభుత్వము తీసికొనెను. దాదూగారి తాలూకు ధృవపత్రముకూడా తీసికొనబడెను. ఈవిధముగా దాదూగారిని, దక్షిణాఫ్రికా ధాటిపోకుండా నిర్బంధితునిగా చేసిరి. ఇది దక్షిణాఫ్రికావాసుల స్వాతంత్ర్యమునకు మహోపద్రవముగానున్నది అని ఆతంతి వార్తలో వ్రాయబడెను.

చెన్నపట్నం, సెప్టెంబరు 11: ఆహార ధాన్యాల నిలవ పరిస్థితి బాగా లేనందున మలబారు వారు ఓణం పండుగకుగాను కోరిన ఒకరోజు అదనపు రేషను యివ్వ సాధ్యంకాదని ప్రభుత్వం ప్రకటించి యున్నారు.

ప్రజాదరణ పొందిన మా "టీరోజ్" సబ్బుల అనుకరణములను చూచి మోసపోకండు

తిరుపతి గొడుగుల ఉత్సవం

తిరుపతి గొడుగుల ఉత్సవం ఆదివారం రాత్రి స్థానికశాఖామాత్యులు కల్లూరి చంద్రమౌళిగారి అధ్వర్యమున జార్జిటౌనులో జరిగెను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G.T. Madras